ANDHRA BHOOMI
SECUNDERABAD ANDHRA PRADESH
Grams: "BHOOMI"
Phone: Editorial—72127
Office—Three Lines—72124
Reg. H. 309
Largest Circulated Telugu Daily Published From The Capital
ఉదయం *

బర్త్‌డే అండ్ వెడ్డింగ్ కేక్స్
స్పెషలిస్ట్స్
KARACHI BAKERY
మొజంజాహి మార్కెట్, సికింద్రాబాద్ బ్రాంచ్
ఎదురుగా, హైదరాబాద్, ఫోన్: 48802
(KHAN & SONS)

ఆంధ్రభూమి

ఎడిటర్ గోరాశాస్త్రి

112388



సంపుటి 11 : సంచిక 231 * సికిందరాబాద్ 30—5—1971 దివారం * 8 పేజీలు 18 పైసలు

ప్రధానితో చర్చల్లో తెలంగాణా ప్రజలకు సమ్మతమైన పరిష్కారం సాధ్యం

ఢిల్లీ బ్యాంకు చీఫ్ క్యాషియర్ మల్హోత్రా అరెస్టు

న్యూఢిల్లీ, మే 29 (యు.ఎస్.ఐ,పి.టి.ఐ)

ప్రధాని పేరు చెప్పి ఢిల్లీ పార్లమెంటు స్ట్రీట్‌లోని స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా బ్రాంచి నుండి నాగర్‌వాలా అనే మాజీ కేషియర్ ఇటీవల 60 లక్షల రూపాయల తీసుకుపోయిన సంఘటనలో బ్యాంకు చీఫ్ క్యాషియర్ వేద్ ప్రకాశ్ మల్హోత్రాను కూడా నేడు అరెస్టు చేశారు.

జూన్ 2వ తేదీ వరకూ మల్హోత్రాను నిర్బంధంలో ఉంచవలసినదని పోలీసులను మేజిస్ట్రేటు ఆదేశించారు.

పోలీసుపై విడుదలచేయాలని మల్హోత్రా తరఫున చెట్టిన దరఖాస్తును కూడా జూన్ 2వ తేదీన కోర్టు పరిశీలిస్తుంది.

ఎలిజబెత్‌రాణిని హత్య చేస్తామని బెదరింపు

లండన్, మే 29 (రాయిటర్)

ఎలిజబెత్ రాణిని హత్యచేయబోతున్నట్టు నిన్న ఒక అజ్ఞాతవ్యక్తి టెలిఫోన్‌లో బెదరించాడు. నిషేధానికిగురైన బ్రిటిష్ రివల్ట్ సైన్యానికిచెందిన వాడనని ఆ వ్యక్తి చెప్పాడు.

ఉత్తరఐర్లాండ్ కంట్రోల్డ్ ఈవెనింగ్ న్యూస్ పత్రికా కార్యాలయానికి టెలిఫోన్ చేసి, ఎలిజబెత్‌రాణి లండన్ సమీపంలోని విల్స్‌డెన్ స్టాన్‌స్టెడ్ విమానాశ్రయానికి ప్రయాణంచేస్తున్న సమయంలో హత్యాప్రయత్నం జరుపనున్నట్టు తెలిపాడు.

ఉత్తరఐర్లాండ్ రాజధాని బెల్‌ఫాస్ట్ నగరంలో బ్రిటిష్ సైనికుల అత్యాచారాలకు ప్రతీకారం చెయ్యడమే తన ఉద్దేశమనికూడా చెప్పాడు.

జత. ఎలిజబెత్‌రాణి విశ్రాంతి కొత్త వంతెన ప్రారంభోత్సవం జరిపిన అనంతరం స్టాన్‌స్టెడ్ విమానాశ్రయానికి క్షేమంగా చేరారు.

ప్రజాసమితి అధ్యక్షుడు చెన్నారెడ్డి ఆశాభావం

[ఆంధ్రభూమి ప్రత్యేక ప్రతినిధి]

న్యూఢిల్లీ, మే 29

తెలంగాణా ప్రజాసమితి నాయకులు డాక్టర్ ఎమ్. చెన్నారెడ్డి నేడు ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీతో తెలంగాణా సమస్య పరిష్కారానికై ఒక అర్థగంటసేపు చర్చలు జరిపారు.

అనంతరం డాక్టర్ చెన్నారెడ్డి పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ తెలంగాణా సమస్య పరిష్కారానికై నేటి చర్చలు మరొకసారి ప్రయత్నం చేయటానికి అవకాశాన్ని కల్పించాయి అని అన్నారు.

ప్రధాన మంత్రి యీ సమస్య పరిష్కారానికై కొత్త ప్రతిపాదనలేవైనా చేశారా అని అడుగగా నేటి చర్చలు సాధారణ విషయాంశాలపైనే కొనసాగాయనీ ప్రత్యేకమైన ప్రతిపాదనలేవీ చేయటం జరగలేదనీ డాక్టర్ చెన్నారెడ్డి చెప్పారు.

నేను శ్రీ చెన్నారెడ్డి శ్రీమతి ఇందిరాగాంధీతో జరిపిన చర్చలలో ఇతరులెవ్వరూ పాల్గొనలేదు.

ఈ సమస్యకు సంతృప్తికరమైన పరిష్కార మార్గమే దైవ కృతగాన వలసిందిగా ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ ప్రజాసితాబామంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యాన్ని కోరిన సందర్భంగా శ్రీ చెన్నారెడ్డి లేదు శ్రీ సుబ్రహ్మణ్యంతో చర్చలు జరుపుతారు.

ఢిల్లీలో ఉండి పోవ నిశ్చయించుకున్న డాక్టర్ చెన్నారెడ్డి ప్రధానమంత్రితో మరొక్కసారి చర్చలు జరిపే అవకాశం ఉంది.

నేడు ప్రధానితో చర్చల అనంతరం డాక్టర్ చెన్నారెడ్డి ఒక ప్రకటనచేస్తూ ఈ చర్చల ఫలితంగా వెలువడే ప్రతిపాదన ఏదైనా తెలంగాణా ప్రజలకు సంతృప్తిని కలిగించేదిగానే ఉంటుందని విశ్వసిస్తున్నాను అన్నారు.

తెలంగాణా ప్రజలు గత 26 నెలల కాలంలో అందోళన ద్వారా ఎన్నికలలో విజయం సాధించటంద్వారా ప్రత్యేక తెలంగాణా రాష్ట్రవాదాన్ని ప్రజలకు తెలియజేశారని చెప్పారు.

ఈ చర్చల పర్యవసానాన్ని గూర్చి నివరూ ఊహాగానాలు చేయటం మంచిది కాదనీ, సంతృప్తి కరమైన పరిష్కార మార్గం ఏర్పడగానే దానిని తెలంగాణా ప్రజలకు తెలియజేస్తానని శ్రీ చెన్నారెడ్డి అన్నారు.

తనను రాయబారిగా పంపే ఉద్దేశ్యంతోనో, పామింగ్ కమిషన్ నత్యుగనూ నియోగించే ఉద్దేశ్యంతోనో ప్రధానితనను చర్చలకై ఢిల్లీకి ఆహ్వానించియుండవచ్చునని పత్రికలలో వెలువడిన వార్తలు సత్యంకాదని డాక్టర్ చెన్నారెడ్డిఅన్నారు. తెలంగాణా సమస్యకు పరిష్కారమార్గానికై చర్చలకు మాత్రమే ప్రధానమంత్రి తనను ఆహ్వానించారని ఆయనఅన్నారు.

నేను డాక్టర్‌చెన్నారెడ్డి ప్రధానిశ్రీమతి ఇందిరాగాంధీతో చర్చలుజరిపేముందుగా శ్రీమతి గాంధి శ్రీ సుబ్రహ్మణ్యంతో తెలంగాణ సమస్యను గురించి చర్చించినట్లు తెలుస్తోంది.

డాక్టర్ చెన్నారెడ్డి సుబ్రహ్మణ్యం సహాయమంత్రిని కూడా కలుసుకున్నారు.

డాక్టర్ రెడ్డి నిన్న సాయంత్రం రాష్ట్రపతి వి. వి. గిరిని కలుసుకొని తెలంగాణా సమస్య పరిష్కారానికై సంతృప్తికరమైన నిర్ణయాన్ని ఆయన పలుకుబడిని ఉపయోగించ వలసిందిగా కోరారు.

ప్రస్తుతం తెలంగాణా సమస్యపై జరుగుతున్న చర్చలు ఫలితంగా చాలా సంతృప్తికరమైన ఒప్పందం కుదిరే వీలున్నదని పరిశీలకులు భావిస్తున్నారు.

అర్థాంతర ఎన్నికలకు పూర్వం ఏపరిస్థితిలో డాక్టర్‌చెన్నారెడ్డి ప్రధానమంత్రితో చర్చలు జరిపిన అనంతరం ఈ సంబంధంగా పరిస్థితులు చాలా మారిపోయాయి.

అర్థాంతర ఎన్నికలలో జాతీయ స్థాయిలో ప్రధాన మంత్రికి విజయం కలుగగా రాష్ట్ర స్థాయిలో పార్లమెంటరీ ఎన్నికలలో 13 తెలంగాణా స్థానాలలోను 10 స్థానాలను తెలంగాణా ప్రజాసమితి గెలుచుకొనటంద్వారా మనవిజయం లభించింది.

డాక్టర్ చెన్నారెడ్డి తెలంగాణా ప్రజాసమితికి చెందిన పార్లమెంటు సభ్యులకు అధికారకాంగ్రెస్‌లోనికి తిరిగి చేర్చివేసే అవకాశం ఉండటంవల్ల శ్రీమతి ఇందిరాగాంధీ తెలంగాణా సమస్య విషయమై స్వతంత్రమైన నిర్ణయాన్ని తీసుకొనగల్గిన వ్యక్తిగా ఈ పరిస్థితులనుగూర్చి ఆంధ్ర నాయకుల అభిప్రాయాన్ని కూడా తెలుసుకుంటున్నారు.

ఈ సమయంలో తెలంగాణా సమస్య పరిష్కారం కాగలుతే వచ్చే సార్వత్రిక ఎన్నికలలో రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ మరింత బలపడగలుతుంది.

రాష్ట్రాలకు ఇతోధిక అధికారాలకై ముఖ్యమంత్రి సూచన

హైదరాబాదు, మే 29 (యు.ఎస్.ఐ)

కేంద్రం నుండి రాష్ట్రాలకు, రాష్ట్రాల నుండి దిగువ స్థాయిలకు అధికార వికేంద్రీకరణ జరగాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి అన్నారు.

కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల సంబంధాలపై రాజమన్నార్ కమిటి నివేదికపై గూర్చి యు.ఎస్.ఐ. విలేకరి శ్రీ బ్రహ్మానందరెడ్డిని ఇంటర్వ్యూ చేసారు.

తమిళనాడుముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి నుండి నివేదిక అధికారప్రతి అందేవరకు తాను వ్యాఖ్యానించదలచుకోలేదని శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు.

అధికార వికేంద్రీకరణకు సంబంధించి కొన్ని రంగాలలో కేంద్రీకరణ జరుగుతున్నదని ఆయన అన్నారు.

రాష్ట్రాలకాధ్యక్షులు హెచ్చుయనున్నప్పుడు కాబట్టి ఆర్థిక వనరులను పెంచుటం అవసరమని తాను ఇదివరలో సూచించినట్లు శ్రీ బ్రహ్మానందరెడ్డి మీడియా గుర్తుకు తెచ్చారు.

వ్యాపార సంస్థలపై విధించే పన్నులలో రాష్ట్రాలకు కొంత భాగం లభించాలని పరిశ్రమలకు లైసెన్సు లివ్వటం రాష్ట్ర ప్రభుత్వాలద్వారా జరగాలని శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు.

ఇప్పుడు పన్నుల వసూలు జరగవలసియున్న తరుణంలో కేంద్రరాష్ట్రాల రిట్రెంచ్ చర్యలకైనా రాష్ట్ర ప్రభుత్వాలు కంగ్రెస్‌కి చెల్లించ వలసిన బకాయిలపైన వడ్డీరేట్లను తగ్గించాలనీ రుణాల చెల్లింపు కాలాన్ని పొడిగించాలనీ శ్రీ బ్రహ్మానంద రెడ్డి అన్నారు.

బొంబాయి హోటల్ ధరల తగ్గింపునకై రాష్ట్రకాంగ్రెస్ విజ్ఞప్తి

బొంబాయి, మే 29 (యు.ఎస్.ఐ.)

హోటళ్లలో తినుబండారాలు, టీ, కాఫీల ధరలు హేతుబద్ధానికి అందుబాటులేనంతగా పెరిగిపోయినవి. కాబట్టి ఈ ధరలను తగ్గించాలని అధికార కాంగ్రెస్ బొంబాయిరాష్ట్ర కమిటి నేడు హోటల్ యజమానులకు విజ్ఞప్తి చేసింది.

పప్పుదినుసులు, ఆవరాలు ఆహారపదార్థాలు చివరకు చెక్కర కూడా కంట్రోలు లేకుండా ఇంతకుముందుకంటె తక్కువ ధరలకు పుష్కలంగా లభిస్తున్నందున అధిక ధరలను ఇంకాయదాపూర్వం కొనసాగించడం ఏ మాత్రం సమర్థనీయం కాదని బొంబాయి రాష్ట్ర కమిటి అమోదించిన తీర్మానంలో వివరించారు

హోటళ్లలో తినుబండారాలు కాఫీ, టీల ధరలు తగ్గించేట్టుగా చేయడానికై గవర్నర్ స్వయంగా జోక్యం చేసుకోవాలని ఆయనకు విజ్ఞప్తి చేయదమన్నామని బొంబాయి ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి అధ్యక్షుడు శ్రీ నాయక్‌జోషి చెప్పారు.

బొంబాయి నగరం జనాభాలో బాదాపు అరవైలక్షల మంది పౌరులు ప్రతిరోజు భోజనం తినిను బయట హోటళ్ళలోనే చేస్తారు.

వ్యాయామ క్రీడల అభివృద్ధికి కోటి 14 లక్షలు

న్యూఢిల్లీ, మే 29 (యు.ఎస్.ఐ)

1971-72 బడ్జెట్‌లో జాతీయ సర్వీసు పథకానికి జాతీయ వ్యాయామ క్రీడల సంస్థకు 1 కోటి 14 లక్షల రూపాయలు కేటాయించారు.

దీనిలో 87 లక్షలు జాతీయ సర్వీసు పథకానికి ఖర్చుచేయాలని నిర్ణయించారు. తతమధ్యం కోటి 10 లక్షలమంది విద్యార్థులకు పరిస్తుంది. 1970-71లో 9లక్షల మంది విద్యార్థులకు మాత్రమే ఇదివర్తించింది.

ఈ పథకాన్ని అమలు జరిపే పాఠశాల విద్యాలయాలు, ఇతర సంస్థలకు రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్రపాలిత ప్రాంతాల పరిపాలనాశాఖలద్వారా గ్రాంట్లుఅందజేస్తారు.

సాధారణ భీమాసంస్థల జాతీయకరణ బిల్లు లోక్‌సభలో ప్రతిపాదన

న్యూఢిల్లీ, మే 29 (యు.ఎస్.ఐ)

దేశంలో సాధారణభీమా వ్యాపారాన్ని ప్రభుత్వ యాజమాన్యం క్రింద కు తీసుకురాదానికి ఉద్దేశించిన బిల్లును ఆర్థిక మంత్రి శ్రీ వై.బి.చవాన్ నిన్నలోక్‌సభలో ప్రతిపాదించారు.

100 సాధారణభీమా సంస్థలను జాతీయంచేస్తూ రాష్ట్రపతి ఈనెల 13వ తేదీ జారీచేసిన ఆదేశాలకు పార్లమెంటు ఆమోదాన్ని [illegible] ప్రభుత్వం కోరుతూ ప్రవేశపెట్టింది.

24 పరిగణాలలో మరో పోలీసులహత్య

కలకత్తా, మే 29 (యు.ఎస్.ఐ)

24 పరిగణాలలో, బరాన్‌పూర్‌లోనున్న మరొక పోలీసులలోనూ మొత్తం ఐదు గురు హత్యకు గురియైనట్లుతెలియవస్తోంది.

ఒరిస్సా రాష్ట్రంలోనుండి కత్తులూని నక్సలైటులు కోర్టులో హాజరుపరచబడి నిర్ణయ విచారణ జరిగుతున్నప్పుడు అరుగురు పోలీసులు పోలీసుస్టేషన్ వెలుపలి రోడ్డుపై ఒక రైలు క్రాసింగ్ వద్ద రైలుకొరకు వేచియున్నప్పుడు వారిపై దాడిచేసి ముగురు పోలీసులను చంపి మిరొక ఇద్దరు వ్యక్తులను కూడా తీవ్రంగా గాయపరిచారు.

శ్రీలంకకు 15 కోట్ల చైనా రుణం

కొలంబో, మే 29 (ఏ.ఎఫ్.పి)

15 కోట్ల రూపాయల విలువైన చైనా శ్రీలంక ప్రభుత్వానికి ఇస్తున్నది. కొత్త పౌండు స్టెర్లింగ్‌లో విలువకల్గిన ఈ రుణాన్ని ఇతర రకాలలో కూడా చెల్లించుకొనవచ్చును. ఉభయ దేశాల మధ్య ఈ సంబంధంగా నిన్న ఒప్పందంపై సంతకాలు జరిగాయి.

చైనా ప్రధాని చౌఎన్-లై ఫిబ్రవరి 26న శ్రీలంక ప్రధానిసిరిమావో బండారునాయకెకు వ్రాసినలేఖలో ఈ రుణాన్ని ఇవ్వదలచినట్లు తెలిపారు.

థాయ్ ప్రధానికి ఇందిర లేఖ

బాంకాక్, మే 29 (రాయిటర్)

థాయ్‌లాండ్ ప్రధాని థనట్ కిట్టికాచర్‌కు ప్రధాని ఇందిరాగాంధీ ఒక లేఖవ్రాసారు. భారత రాయబారి డాక్టర్ పి. కె. బెనర్జీ ఆ లేఖను నిన్న అందజేసినట్టు అధికార వర్గాలవారు చెప్పారు.

తూర్పుబంగాళా పరిస్థితిపైనే ఆ లేఖ వ్రాసి ఉంటారని భావిస్తున్నారు.

శివసేనికుల దాడిలో అధికార కాంగ్రెస్ కార్యకర్త మృతి

హైదరాబాద్, మే 29

ఉత్తరబొంబాయిలోని విక్రోలిలో అధికార కాంగ్రెస్‌కు చెందిన కార్యకర్త శ్రీ రజాకును నిన్న శివసేన వలంటిస్తు కత్తితో పొడిచి చంపినారు.

ఆ తరువాత కొందరు కాంగ్రెస్ వాదులు ఎదురుదాడి చేసి కొందరు శివసైనికులను గాయపర్చారని తెలిసినది.

సమ్మెపట్ల ప్రభుత్వ వైఖరి ఇంకా పరాసీ స్థితి

చర్చలు జరిపి కూడా ప్రయోజనం కనిపించడం లేదని నిబ్బంది నాయకుల ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, మే 29

ప్రభుత్వానికి, నిబ్బంది నాయకులకూ మధ్య నేడు నాలుగవరోజున కూడా కొద్దిసేపు చర్చలు కొనసాగినప్పటికీ సమ్మె పరిష్కారానికి మార్గం మాత్రం కనిపించ లేదు.

ప్రభుత్వం కొత్త ప్రతిపాదనేదీ చేయ లేదు. కాబట్టి పరిస్థితిలో కూడా ఏ మార్పూ వచ్చి లేదని ప్రధాన కార్యదర్శితో జరిగిన ఆ చర్చల అనంతరం పత్రికా విలేకరులతో మాట్లాడుతూనిబ్బంది నాయకులు చెప్పారు.

ప్రభుత్వం మొండివైఖరిని అవలంబిస్తున్నదనీ, అసలు సమస్య పరిష్కరించు కానీ ఉద్దేశ్యమే ప్రభుత్వానికి లేనట్టు కనిపిస్తున్నదని వారు అన్నారు.

ప్రభుత్వ వైఖరి మారితే తప్ప ఇంకా చర్చలు జరిపి ప్రయోజనం లేదని భావిస్తున్నామనికూడా కొన్నిప్రశ్నలకు సమాధానమిస్తూ వారు చెప్పారు.

సమ్మె పరిస్థితిని గురించి చర్చించేందుకు నిమిత్తం సంయుక్త కార్యాచరణ సంఘం సభ్యులు, తాలూకాశాఖల పదాధికారులు ఈ నెల 31వ తేదీన ఇప్పుడు జరగనున్నదని తెలంగాణా నిబ్బందిసంఘం సంయుక్త కార్యాచరణ సంఘ కన్వీనర్ శ్రీ జి. రామచందర్ దాదెడ్డి తెలిపారు.

సమ్మె పరిస్థితిని గురించి చర్చించి భావికార్యక్రమాన్ని రూపొందించుకొనే నిమిత్తం ఈ నెల 31వ తేదీ మధ్యాహ్న 12గంటలకు రాష్ట్రకార్యాలయంలో జరగనున్న సమావేశానికి కార్యవర్గ సభ్యులు, జిల్లా, బ్లాకుస్థాయిలాల అధ్యక్ష కార్యదర్శులూ, హాజరుకావాలని ఆంధ్రప్రదేశ్ ప్రైమరీ టీచర్ల సంఘాధ్యక్షుడు శ్రీ కె. జనార్దనరావు విజ్ఞప్తి చేసారు

పాకిస్తాన్‌కు ఇంధనం సరఫరాకు థాయ్ ప్రభుత్వం నిరాకరణ

న్యూఢిల్లీ మే 29 (యు.ఎస్.ఐ.)

పైన కావలసినలకు గాను పాకిస్తానకు ఇంధనం సరఫరా చేయజాలమని థాయ్ విదేశాంగ నేడు ప్రకటించినది.

పాకిస్తాన్ అంతర్గత వ్యవహారాలలో ప్రమేయం పెట్టుకోదలచినదే తమ అభిప్రాయమనికూడా థాయ్‌లాండ్ స్పష్టంచేసినది.

పాక్ కాల్పుల్లో ఇద్దరి మృతి

బనిగామి, మే 29 (యు. ఎస్. ఐ.)

24పరగణాలలోని మోహనా దాంగా గ్రామంపై పాకిస్తాన్ బలాలు శనివారం కాల్పులవల్ల ఇద్దరు భారతీయులు మరణించారు.

మరో సంఘటనలో రవణ దేశాలు ఎడతెగకుండా జరగడం వల్ల కాల్పులు నిలిచి పోయినవి.

అస్సాంలోని గోల్పారా జిల్లా నరిహాడలో శత్రుసైన్యం ప్రాంతంలోనూ పాకిస్తాన్ బలాలు కాల్పులు జరగడం మన బలాలు మరియు కాల్పులు జరిపినవి.

గోల్పారా జిల్లా, గారో కొండల జిల్లా సరిహద్దులలో పాక్ బలాలు కేంద్రీకృత మౌతున్నట్టు వార్తలందినవి.

విద్యావంతులైన నిరుద్యోగుల సంఖ్య 18 లక్షలు

న్యూఢిల్లీ, మే 29 (యు. ఎస్. ఐ)

ఉద్యోగాలకోసం 1970 ఆఖరు నాటికి 18 లక్షల మంది విద్యావంతులైన నిరుద్యోగులు ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజిలలో తమ పేరున నమోదు చేసుకున్నారు.

వీరిలో 1,77,049 మందిఉద్యోగాలు కల్పించారు.

వీరిలాగా మెట్రిక్ లేక అంతకంటే ఎక్కువ విద్యార్హతలుగలవారు.

పంతరగుడ్డు, మెదా పైన పరిశీలన: బ్రహ్మానందరెడ్డి సూచన

హైదరాబాద్, మే 29 [యు.ఎస్.ఐ]

కేంద్రప్రభుత్వంలో మంతరగుడ్డు, మైదాపైన పనిచేస్తున్నవారు ఇదివరకే పరిశీలించాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి సూచించారు అన్నారు.

పాలప్రభుత్వ పోషకులు ఎట్లా ఉంటారని పార్లమెంటులో కాంగ్రెస్ పార్టీ ఉపనాయకుడు శ్రీ జగజీవన్‌రామ్ ప్రశ్నించారు.

ఆర్థికశాఖ పోషకులు ఎట్లా ఉంటారని పార్లమెంటులో గత సమావేశాలలో ప్రశ్నించారు.

గోల్పారా జిల్లా, గారో కొండల జిల్లా సరిహద్దులలో పాక్ బలాలు కేంద్రీకృత మౌతున్నట్టు వార్తలందినవి.

వియన్నాను రుమేనియా విమానం బలవంతంగా మళ్ళింపు

వియన్నా, మే 29 (రాయిటర్)

రుమేనియాకు చెందిన ఒక ప్రయాణికుల విమానం వైమానికుల తుపాకి ఎక్కుపెట్టి ఈ విమానాన్ని బలవంతంగా ఇక్కడికి మళ్ళించుకొని వచ్చిన అనుమానిత సాయుధ మండాగులను పోలీసులు అరెస్టు చేసారు.

విమానం ఆస్ట్రియారాజధాని వియన్నా చేరి విమానాశ్రయంలో దిగగానే సాయుధ పోలీసులు చుట్టుముట్టి విమానంలోని దుండగులను అరెస్టు చేసారు.

కొత్తపన్నులవల్ల ధరలు పెరుగవని ఆర్థిక శాఖ అధికారుల వాదం

న్యూఢిల్లీ, మే 29 (పి.టి.ఐ యు.ఎస్.ఐ)

బడ్జెట్ ప్రతిపాదనలో ప్రకటించిన కొత్త ఎక్సైజ్ సుంకాలవల్ల ధరలుపెరిగి పెరుగవని సల్పబ్రైన నర్దుబాటు హేతుం ఉండవచ్చునని ఆర్థికశాఖ అధికారులు అన్నారు.

సామాన్య ప్రజలు ఉపయోగించే వస్తువులపై అదనపు పన్నులు, సుంకాలు విధించ నందువల్ల ధరలపై బడ్జెట్ ప్రభావం ఉండదని వారు వాదించారు.

ఆర్థిక మంత్రిత్వశాఖలో కార్యదర్శులు శ్రీ ఎస్. పి. పాండే, డాక్టర్ ఐ. జి. పటేల్ నేడు పత్రికా గోష్ఠిలో ప్రసంగిస్తూ బడ్జెట్ ప్రతిపాదనల ప్రభావాన్ని గూర్చి వివరించారు.

గత సంవత్సరం టోకుధరల సూచీలో ఏడు పాయింట్లు పెరగడానికి బడ్జెట్‌లో కొత్త పన్నులు కారణం కాదని సమర్థించారు. ఆహార పదార్థాలు, ఆహారేతర వస్తువుల కొరత పరిస్థితివల్లనే ధరలు పెరిగాయని వారు వాదించారు.

ఈ సంవత్సరంకూడా సామాన్య ప్రజలు వినియోగించేవస్తువులపైఎక్సైజ్ సుంకాలు విధించలేదని వారన్నారు.

పెట్రోలియం వస్తువులు, సిగరెట్లపై సుంకం ఫలితంగా కాల్చువారే వారిపైన సిగరెట్లు తాగేవారిపైన కొంతభారంఉండవచ్చునని కార్యదర్శులు భారతదేశంలో ఇంకా పేదరికమేనని వారన్నారు.

మోటారువస్త్రాలపై పీటర్‌కు 4 పైసలు, సమర్థరకం వస్త్రాలపై 6పైసలు మాత్రమే ధర పెరుగుతుందని ఇదేమంత పెద్దభారం కాదనివారన్నారు. టాయిలెట్ సబ్బులు ధరమాత్రం అతిస్వల్పంగా పెరుగవచ్చునని, లాండ్రీ సబ్బులు, ఇళ్ళలోవాడే సబ్బులపై సుంకాలు విధించబడలని వారన్నారు.

డీజిల్ ఆయిల్‌పై సుంకం పెరుగ కాబట్టి బస్సుల ప్రయాణం ప్రియం కానవసరంలేదన్నారు. ఆయిల్, టాక్సీ ధరలు, అద్దెధరలుపెరుగవచ్చునినివ్వాడ అంగీకరించ్చారు.

హైదరాబాద్‌లో గ్రామీణకు 10 పైసల పంతున కొత్త లేవి విధింపవల్లనాన్‌రొట్టె స్వల్పంగా పెరుగుతుందని అయితే నాన్ రొట్టె ధరలు మారవని వారన్నారు. ఇప్పుడు 70 పైసల ధరకు ఉన్న నాన్ రొట్టె ఇక 78 పైసలకు అమ్మవచ్చునని, కర్మాగార ధర తగ్గినందువల్ల మైదాతో చేసే మిఠాయిల ధర పెరుగనవసరంలేదని వారు వివరించారు.

సిగరెట్ల ధరలు

కార్మికుల జీవన వ్యయసూచీలో సిగరెట్లకు పొయింట్ నాలుగు శాతం మాత్రమే వినియోగిస్తున్నారని తెలుస్తున్నదన్నారు.

కొత్త పన్నుల ఫలితంగా సిగరెట్ల ధరలు 3 పైసలనుండి 40 పైసలదాకా పెరుగవచ్చునని యీ అధికారులు వివరించి చెప్పారు.

పది సిగరెట్లు ఉండే బార్మినార్, సిలర్స్ స్పెషల్ ప్యాక్ ఇరవయిందు 36 పైసలు అమ్మవచ్చు. ఇంతకు ముందు ఇవి 33పైసలు అమ్మేవని వారు చెప్పారు. బర్కిలీ, సిలర్స్ ధర ప్రస్తుతం 8 పైసలు పెరుగవచ్చు. ఇప్పుడు వాటి ధర 58 పైసలు.

ఇప్పుడు పెర్ల రూపాయి అమ్ముతున్న విల్స్ నెవీకట్ ఇర రూపాయి 16 పైసలు అమ్ముతాయి. రెడ్ ఆర్మీ ఫైన్ ధర 18 పైసలు పెరిగి 128 పైసలు అమ్మవచ్చు. ఇరవై సిగరెట్ల ఎడాహా హెల్త్ 191 పైసలకు విక్రయించవచ్చు.

పది సిగరెట్ల క్యాప్టెన్ హెల్త్ ధర 29 పైసలు, గోల్డ్‌ఫ్లేక్ ధర 36 పైసలు, ఇండియాలింగ్స్ ధర 40 పైసలు పెరుగవచ్చునని యీ అధికారులు అన్నారు.

1974 మే 31వ తేదీ తరువాత పరిశ్రమలను ప్రోత్సహించడానికై ఇచ్చే అభివృద్ధి రాయితీలు ఉపసంహరించుకోవాలని నిర్ణయాన్ని గూర్చి శ్రీ పటేల్ వివరించారు. పరిశ్రమలను స్థాపించిన తొలి రోజులలో వాటిని ప్రోత్సహించడానికై ఇచ్చే రాయితీలు శాశ్వతంగా కొనసాగాలని కోరడం సబబు కాదన్నారు.

1970-71 సంవత్సరంలో కేంద్ర రాష్ట్రప్రభుత్వాల మొత్తం లోటు 300 కోట్ల దాకా ఉండవచ్చునని చెప్పారు.

1971-72 సంవత్సరంలో కేంద్ర బడ్జెట్ ప్రతిపాదనలవల్ల మొత్తం 294 కోట్ల రూపాయలదాకా పన్నుల రూపంలో వసూలు కాగలదని అంచనా వేసినట్టు చెప్పారు.

1971-72 వార్షిక ప్రణాళిక పెట్టుబడి 3,024 కోట్లు

గత ఏడాదికన్న 400 కోట్లు అధికమని ఆర్థికమంత్రిత్వశాఖ అధికారుల వివరణ

న్యూఢిల్లీ, మే 29 [పి.టి.ఐ]

నూతనగవ పరిశ్రమిక క్రింద మూడవసంవత్సరమైన 1971-72 వార్షిక ప్రణాళిక పెట్టుబడి 3,024 కోట్ల రూపాయల మేరకు ఉంటుందనీ ఈ మొత్తం 1970-71 సంవత్సరానికి సంబంధించిన పరిశ్రమిక కేటాయింపులకన్న సుమారు 400 కోట్ల రూపాయలు ఎక్కువ.

గత 1970-71 సంవత్సరంలో ప్రణాళిక కేటాయింపులను వినియోగించడంలో కేంద్రరంగంలో 200 కోట్ల రూపాయల మిగులు నిర్వడినది. రాష్ట్రరంగంలోకూడా ప్రణాళికావ్యయం ఎంత తగ్గినదో వివరంగా తెలియలేదు. తరాకాలాలవల్ల 1970-71 వార్షిక పరిశ్రమిక పెట్టుబడిని సవరించిన అంచనాలలో 2,400 కోట్ల రూపాయలని పేర్కొన్నారు.

వర్తమాన సంవత్సరంలో కేంద్ర, రాష్ట్ర రంగాలలో కలిసి 3024 కోట్లరూపాయలు పెట్టుబడినిర్ణయించడంతో, గడచిన ఏడాదిలో నికరవ్యయంతో పోల్చినప్పుడు 600 కోట్ల రూపాయలలు ఎక్కువగా ఉన్నది. యీ 600 కోట్ల రూపాయలను కేంద్రరంగం, రాష్ట్ర రంగాలఅభివృద్ధి

(మిగతా రేవ పేజీలో)

యాహ్యాఖాన్‌కు సుహార్తోమద్దతు

రావల్పిండి మే 29 (పి.టి.)

తూర్పుబెంగాల్ పరిణామాలపై ఇంకా నీతియా అర్థమవుతు. జనరల్ సుహార్తో యాహ్యాఖాన్‌కు తన మద్దతుతెలియజేసారు. ఇతర దేశాల అంతరంగిక వ్యవహారాలలో జోక్యంచేసుకునే అధికారం ఏ దేశానికీ లేదని ఆయన అన్నారు.

యాహ్యాఖాన్ రావల్పిండిలో పాత్రికేయులు సమగ్రత, సమైక్యత పరిరక్షించబడుతాయని ఆయన ఆశాభావం వెలిబుచ్చారు.

బంగ్లాదేశ్ విముక్తి తధ్యమని మౌలానా భాషానీ విశ్వాసం

ముక్తీబాహినగర్, (బంగ్లాదేశ్) మే 29 (పి.టి.ఐ., యు.ఎస్.ఐ.)

దురాక్రమణ జరుగుతున్న పాకిస్తాన్‌కి వ్యతిరేకంగా తీవ్రతరమవుతూ పోరాటం సాగిస్తున్న పేడున్నర కోటి మంది బంగ్లాదేశ్ ప్రజలకు విజయం లభ్యమవుతుందని చెప్పిన అనుకూల నేషనల్ అవామీ పార్టీ నాయకుడు మౌలానా హమీద్‌ఖాన్ భాషానీ ధృఢవిశ్వాసం ప్రకటించారు.

బంగ్లాదేశ్‌లోని ఒక అజ్ఞాత ప్రాంతం నుండి అవామీలీగ్ పత్రిక "జై బంగ్లా"కు పంపిన సందేశంలో ఆయన ప్రైవేటుగా భాషానీ విశ్వాసం ప్రకటించారు.

మాతృభూమినుండి పాక్ సైనికులను తరిమివేయడం ఖాయమని భాషానీ పేర్కొన్నారు.

కమ్యూనికేషన్ల ధ్వంసం

బంగ్లాదేశ్ ఉత్తర పశ్చిమ రంగాలలో కమ్యూనికేషన్ సౌకర్యాలను ధ్వంసం చేయడంద్వారా పాకిస్తానీ సేనల రాకపోకలకు గెరిల్లా దళాలు తీవ్ర ఆటంకాలు కలిగించాయి. పలు చోట్ల బారికాడ్ పోస్టులపై గెరిల్లాలు దాడులు జరిపారు. ఆ దాడులలో మృతి చెందిన పాక్ సైనికుల సంఖ్య రోజురోజుకు పెరుగుతూ ఉంటుందని భావిస్తున్నారు.

పశ్చిమరంగంలో బులాయి-జిశోర్ మధ్య రైలుమార్గాన్ని, జిశోర్-కాందని పాలాయిల్ రైలు మార్గాన్ని గెరిల్లాలు ధ్వంసం చేసారు.

రంగాపూర్ ప్రాంతంలో ఒకగెరిల్లా దళం పి ధ్వంసంచేసి పాకిస్తానీయులు పయనం చేస్తున్న రైలుపై గెరిల్లాలుదాడి జరిపారు. ఆ దాడిలో పది మంది పాక్ సైనికులు మృతి చెందారు.

సిల్హట్, కామిల్లా జిల్లాలకు కూడా దాడులు జరిగాయి.

నగరంలో ఉష్ణాంశ

హైదరాబాద్, మే 29

గరిష్ఠ ఉష్ణోగ్

పంచాంగం

ఆదివారం మే–30

స్వస్తిశ్రీ చాంద్రమాన విరోధికృత్ నామ సంవత్సర జ్యేష్ఠ శుక్ల షష్ఠి మధ్యాహ్నము గం 8–07 నిం॥ వరకు. తదుపరి సప్తమి. ఆశ్లేష రాత్రి గం. 9–17 నిం॥ వరకు తర్వాత మఘ. వర్జ్యం ఉదయం గం. 9–05 నిం॥ నుండి గం. 10–49 నిం॥ వరకు

ఉదయ మధ్యాహ్న సమయములు ఏ కొత్త ప్రయత్నములకూ శుభము కాదు. ప్రయాణములూ, ఉద్యోగ ప్రయత్నములకూ, స్పెక్యులేషన్, క్రీడా రంగ సంబంధ విషయములూ, గృహవసతియందు మార్పులూ, వ్యాపార సంబంధ విషయములూ శుభ ఫలితములు నీయజాలవు.

సాయంకాలము వ్యాపారపు ఒప్పందములకూ, గృహములు, భూములు కొనుగోలుచేయుటకూ, ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ. స్పెక్యులేషన్‌కూ, విహారంగ సభలకూ శుభము

వ్యాపార రంగం :– వెండి బంగారములూ, స్టాకులూ, షేర్లు యథాతథముగా నుండును. నూనెలూ, నూనెగింజల ధర తగ్గును. వస్త్ర, జనపనార ధర హెచ్చును.

ఆంధ్రభూమి

ఆదివారం, 30 మే, 1971

క్రూరాతి క్రూరమైన కేంద్ర బడ్జెట్–(2)

బాధ తప్పదు;– విమర్శలూ, నిరసన ప్రకటనలూ దండుగ; లోక్‌సభలో అధికార కాంగ్రెస్ పార్టీకి తిరుగులేని మెజారిటీ ఉందిగనుక, చవాన్‌గారి బడ్జెట్ ప్రతిపాదనలకు ఆమోదముద్ర సునాయాసముగా లభిస్తుంది:– సామాన్య, మధ్యమ, తరగతుల వారు ఉద్రేకపడితే మానసిక శాంతినీ, ఆరోగ్యాన్నీ పోగొట్టుకుంటారుగాని పరిస్థితిని మార్చలేరు;– వాళ్ళ జేబులోని రూపాయి నోటు కొనుగోలు శక్తి నీరసించింది;– రూపాయి నోటుతోపాటు తాముకూడా క్రుంగి కృశించడం దేనికి ?

పాలక వర్గాలవారు మననొసట ఏది వ్రాశారో దానిని అనుభవించి తీరాలి:– రూపాయినోటుకు శక్తి ఉడిగినా, చిన్న జేబుల వాళ్ళందరూ తమను తామే ఓదార్చుకుని కాలక్షేపం చెయ్యాలి.

ఆశ్చర్యం కలిగిస్తున్న అంశం ఒక్కటే:– అహరహమూ సామ్యవాద నినాదమంత్రాలను పారాయణం చేస్తున్న చవాన్‌గారు ఇలాంటి బడ్జెటును తయారుచేసీ, సామాన్యులనూ, మధ్యమ తరగతివారినీ హింసించాలని ఎందుకు నిశ్చయించారు ?

ప్రభుత్వానికి వనరులు కావాలి;– మంచిది;– ఎందుకు కావాలో చవాన్‌గారు బడ్జెట్ ప్రసంగంలో వివరించారు;– బాగుంది;– ప్రభుత్వానికి ఎక్కువ ఆదాయం విధిగా అవసరమని అర్థం చేసుకున్న పరిపాలనా దక్షుడికి, అందులోనూ ఆర్థిక శాఖ మంత్రికి, అత్యధిక జనావళిని బాధపెట్టకుండా పన్నులు విధించే ప్రక్రియలో ప్రావీణ్యం ఉండాలి.

చవాన్‌గారికి ఆ ప్రావీణ్యం సుతరామూ లేదని మొన్న టి బడ్జెట్ ప్రతిపాదనలు రుజువుచేశాయి;– ఆయన ఆర్థిక శాస్త్ర పరిజ్ఞానం అంతంత మాత్రం;– పూర్వానుభవం శూన్యం;– రాజకీయ రంగంలో మహానాయకుడు కావచ్చును;– బ్యాంకు, ద్రవ్య, కోశాగార, వర్తక వాణిజ్య, సమస్యల సంపుటితో ప్రాథమిక పరిచయమైనా ఉండాలి కదా ? ప్రయోగాలద్వారా పరిజ్ఞానాన్ని సంపాదించడం ఆయనకు సుఖంగా ఉంటుందిగాని, ప్రజలను బాధించి విద్య నేర్చుకోవడం సమంజసంకాదు:– ఫైనాన్సు శాఖ మంత్రి పదవిని సంశయిస్తూనే స్వీకరించారు.

ఫలితం నేడు దేశం అనుభవిస్తున్నది.

అధికాదాయ సేకరణార్థం, పన్నులు ఎలా విధిస్తే సత్ఫలితాలు వస్తాయి ? సిద్ధాంతవాదాలటుంచి, అనుభవజ్ఞులు రెండు ప్రాథమిక సూత్రాలపట్ల శ్రద్ధ వహిస్తారు:– (1) పన్నుల జాబితా ఎంత తక్కువగా ఉంటే అంత మంచిది;– పన్నుల వసూలుకు ధనం ఖర్చవుతుంది:– ఒక రూపాయి వసూలు చేయడానికి అందులో పావువంతు ఖర్చయితే, ప్రయోజనమేమిటి ? (2) సవాలక్ష ప్రత్యక్ష, పరోక్ష సుంకాలు విధించడానికి బదులు, తక్కువ ఖర్చులో ఎక్కువ ఆదాయాన్నిచ్చే ప్రక్రియలను ఎన్నుకోవాలి;– కోట్లాది జనాన్ని బాధించి, ప్రభుత్వయంత్రాంగానికి ఎక్కువ పని కల్పించే పన్నులు వాంఛనీయంకావు;– అమలులోఉన్న పన్నులనే ఎక్కువ చేయడంద్వారా పాలకుల ధ్యేయం సుఖవుగా నెరవేరుతుందిగాని, దీర్ఘకాలికముగా ఆలోచిస్తే చాలా అనర్థాలు వస్తాయి; స్థిరపడిన ఒక విధానాన్ని గడియగడియకూ మార్చరాదు చివరకు అవ్యవస్థకు దారితీస్తుంది;– యంత్రాంగానికి అధికక్రమం:– విపరీత కాలయాపన;– దస్తరాల పెరుగుదల:– వీటన్నింటినీ అంచనా వేసుకోవాలి:– అంచేత, పనరుల సేకరణకు నూతన మార్గాలు అన్వేషించాలి: పన్నుల వ్యవస్థకు కొంత స్థిరత్వం అవసరం;– లేకపోతే అవినీతీ, పన్నుల ఎగవేత మార్గాలూ అధికమవుతాయి.

రెండు ప్రాథమిక సూత్రాలనూ చవాన్‌గారు సంపూర్ణంగా తిరస్కరించారు;– కంటికి కనబడిన ప్రతి వస్తువుమీదా పన్ను వేశారు:– ఫలానా వస్తువుమీద పన్నువేస్తే వచ్చే ఆదాయమెంత ? ఉదాహరణకు థెర్మోఫ్లాస్కులు తీసుకుందాము;– ఇంత వరకూ వాటిమీద ఎక్సైజ్ సుంకంలేదు: వాటి ఉత్పత్తి పరిశ్రమ యిప్పుడిప్పుడే వికసిస్తున్నది: వాటిని కొత్తగా చేర్చారు;– "విలువను బట్టి" 15 శాతం పన్నువేశారు: తద్వారా 52 లక్షల రూపాయిల ఆదాయం వస్తుందని అంచనా;– అంతస్వల్పం కోసం వినియోగదారులను వేధించడం నిజంగా అవసరమా ? నేడది విలాసవస్తువుకాదు; స్వల్పాదాయ వర్గాలవారికిసైతం అవసర వస్తువు:– వృద్ధులకూ, వ్యాధిగ్రస్తులకూ యింకా అవసరం: ఇటు ప్రజలకు బాధ, అటు ప్రభుత్వానికి వచ్చే ఆదాయం 52 లక్షలు.

సబ్బులు, తలనూనెలు, స్త్రీల అలంకరణ సామగ్రి నేడు యివన్నీ విలాసవస్తువులా ?– ప్రతి పల్లెటూరులోనూ కాఫీ, టీ, పానీయాలు విక్రయించే హోటల్‌కు గాజు గ్లాసులు అవసరం: పాటిమీద పన్ను హెచ్చించారు: బాధపడేదెవరు ? మహానగరాలలో "ఐదు నక్షత్రాల" హోటల్ ఆకాశ హర్మ్యాలలో విడిదిచేసే సంపన్నులు కారు

బడ్జెట్ అనేనరికి ప్రతి సంవత్సరమూ, కేంద్రంలో ప్రతి ఆర్థికమంత్రికీ ఓంప్రథమం సిగరెట్లు శ్లాఘనం వస్తాయి: బహుశా అవి తాటిదూలాల ప్రమాణంలో వారి కళ్ళముందు కనబడి నాట్యం చేస్తాయి కాబోలు: గట్టిగా పన్ను విధిస్తారు: సిగరెట్లు మనిషి ఆరోగ్యానికి ప్రమాదకరమైనవి: వద్దనదగినవస్తువులు, విలాసవస్తువులు, నిజమే; కాని, నేటి ఉద్రేకపూరిత యంత్రయుగ జీవితంలో సిగరెట్లు చాలా మంచివి అవసర వస్తువులుగా స్థిరపడ్డాయి: జాతి ఆరోగ్యాన్ని సిగరెట్లు శిథిలం చేస్తున్నాయి; అంగీకరించక తప్పదు: ఐతే, బ్రాందీ, విస్కీ వంటి మద్యపానీయాలను చవాన్‌గారు కరుణించి వదిలేశారు; మద్యనిషేధాన్ని క్రమక్రమంగా అన్నిరాష్ట్రాలూ రద్దుచేస్తున్నాయి; లోటు బడ్జెట్ల బెడద దాపురించింది కనుక, ఎక్సైజ్ ఆదాయం కావాలి; ఇలాంటి సమయంలో మద్యపానీయాలమీద సుంకాన్ని హెచ్చించి, రాష్ట్ర ప్రభుత్వాలకు అసంతృప్తి కలిగించరాదని శ్రీ చవాన్ భావించారేమో; లేదా వాటిసంగతి మరిచిపోయారను కోవాలి.

సామాన్యుడి జీవనాన్ని ఆర్థికమంత్రి దుర్భరం చేశారు: పోనీ ధనికవర్గాలవారు సంతోషిస్తున్నారా ? లేదు: ఆదాయంపన్ను మీద సర్చార్జీ పెంచారు: "సంపద పన్ను" హెచ్చించారు: సంపన్న వర్గాలకు బాధలేకపోయినా, "సహాయనిరాకరణ"కు సాకు దొరికింది. మార్కెటులోకి పెట్టుబడి ధనంరాదు; మొహమాట పడుతుంది; అనగా బ్లాక్‌మార్కెట్ డబ్బు చీకటిలోనే సంచరిస్తూంటుంది; చీకటి ధనం అభివృద్ధిని శ్రీ చవాన్ ఆశీర్వదించారు; పారిశ్రామిక రంగంలో "డెవలప్‌మెంట్ రిబేట్" సౌకర్యాన్ని 1974లో రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు; అందువల్ల మార్కెట్‌లోకి పెట్టుబడి చకచకా ప్రవహిస్తుందనీ, నాలుగవ ప్రణాళికకు తోడ్పడుతుందనీ చవాన్‌గారి అంచనా.

అక్కడే పొరపాటు పడ్డారు; అసలుకే మోసం వస్తుంది; పెట్టుబడిదారులు మొత్తం పరిస్థితులకు అనుస్పందిసారుగాని, "రిబేటు" సౌకర్యంకోసం దౌడుతీస్తూ ముందుకురారు: వాళ్ళు చాలా సుకుమారులు.

డెవలప్‌మెంట్ రిబేటును ఉపసంహరించినంత మాత్రాన సత్ఫలితాలు రావు; కేంద్ర ప్రభుత్వానికి గుండె దిటవు ఉండే స్టాక్ ఎక్స్ఛేంజీలనూ, షేర్‌మార్కెట్లనూ తక్షణం మూసి వేయాలి: అంతవరకూ, ఎన్ని చిట్కాలు ప్రయోగించినా లాభం లేదు.

చవాన్‌గారి బడ్జెట్‌కు కైవారం మినహా కేంద్ర బిందువు లేదు; కలగూరగంప వ్యవహారం; ఎన్ని శీర్షాసనాలు వేసినా, 220 కోట్ల రూపాయిల లోటు అలాగే మిగిలింది; లోటు బడ్జెటు విధిగా ద్రవ్యోల్బణాన్ని యింకా తీవ్రస్థాయికి తీసుకు వెళుతుంది; నేటి అధిక ధరలు మరిమరీ ఆకాశాన్నంటుతాయి; సబ్బులూ తలనూనెలనుండి రైలు ప్రయాణాలవరకూ, టెలిగ్రామ్ ఛార్జీలవరకూ అన్నీ కలిసి బడుగు జీవులను కాల్చుతుంటే, సంఘంలో తీవ్రమైన అసంతృప్తి వస్తుంది; పారిశ్రామిక, వ్యావసాయిక, రంగాల ధనికస్వాములను అదుపులో పెట్టలేకపోగా వారి సహకార నిరాకరణను మాత్రం సాధించగలిగారు శ్రీ చవాన్; బడుగువర్గాల వెన్నెముక చితకబాదారు; దళారీలు అతిత్వరగా అధికలాభాలార్జించడానికి బోలెడన్ని అవకాశాలు కల్పించారు; ఇన్ని వైఫల్యాలను ఒక్క బడ్జెట్‌లో యిరికించడానికి అసాధారణ ప్రతిభ కావాలి; జాతీయ ఆర్థికరంగం స్వరూప స్వభావాల గురించి ఏమీ తెలియని ప్రతిభావంతులే యిలాంటి బడ్జెటును బనాయించగలరు; చవాన్‌గారు అంతటితో ఆగలేదు; దానికి "సామ్యవాద బడ్జెట్" అని చీటీ అంటించారు: చవాన్‌గారి ఆశావాదం తిరుగులేనిది.

కల్వచెర్ల దోపిడీ కేసులో ఇద్దరి అరెస్టు

(ఆంధ్రభూమి వలిగిరి)

హైదరాబాద్, మే 29

పశ్చిమగోదావరి జిల్లా కల్వచెర్లలో దోపిడీ కేసుకు సంబంధించి అనుమానితులు ఇద్దరిని పోలీసులు నేడు అరెస్టు చేసినట్టు ఇక్కడ పోలీసు ప్రధాన కార్యాలయానికి నేడు సమాచారం అందినది.

కల్వచెర్లలో ఈ నెల 18 వ తేదీ వ్యాపారం ఇండ్లపై ప్రజాసమూహాలు దాడిచేసి వారి వద్ద ఉన్న ధనాన్ని దోపిడీ చేయడమేగాక ప్రామిసరీనోట్లను కూడా దగ్ధం చేసిన విషయం పాఠకులకు విదితమే.

వేములవాడలో సమాచార కేంద్రం

(ఆంధ్రభూమి విలేకరి)

వేములవాడ, మే 29

వేములవాడలో ఈనెల 28వ తేదీనుండి సమితి సమాచార కేంద్రాన్ని పోస్టాఫీసునకు వెనుకగల భవనంలో ఏర్పాటుచేసారు.

ప్రతి రోజు సాయంత్రం 4 నుండి 6 గంటలవరకు. సెలవు రోజులలో మాత్రం ఉదయం 8–30 నుండి 10–30 గంటల వరకు ఈ సమాచార కేంద్రం పని చేస్తుందనీ. చదువరుల సౌకర్యానికై దిన వార పత్ర. మాన పత్రికలు తెప్పిస్తున్నారనీ, సమితి సహాయ పౌరసంబంధ శాఖాధికారి శ్రీ టి. ఆనందరావు పత్రికా ప్రకటనలో తెలియచేసారు

అంగారక గ్రహంపై జీవరాసి ఉనికి గురించి పరిశీలన

'మార్స్–3' ఉపగ్రహాన్ని కూడా ప్రయోగించినట్టు రష్యా ప్రకటన

మాస్కో, మే 29 (రాయిటర్)

రెండు సోవియట్ ఉపగ్రహాలు అంగారక గ్రహంచేరగా పయనిస్తున్నాయి. భూమికి దగ్గరగా ఉన్న గ్రహాలలో ఒకటైనఅంగారక గ్రహంపై జీవరాసిఉన్నదా అనే విషయాన్ని పరిశీలించ డానికై యీ ఉపగ్రహాలను రష్యా ప్రయోగించినట్టు తెలుస్తున్నది.

మార్స్–2ఉపగ్రహాన్ని రష్యాఇంతకు ముందే ప్రయోగించినది. మార్స్–3ఉపగ్రహాన్ని భారత కాలమానం ప్రకారం నేటి ఉదయం 5 గంటలకు ప్రయోగించారు. బేకోనూర్ ప్రయోగశాల నుండి ప్రయోగించిన యీ ఉపగ్రహం బరువు 4 టన్నులకు పైగా ఉంటుంది అంగారక గ్రహం, పరిసరాలను కూడా యీ ఉపగ్రహాలు ఫొటోలు తీసి భూమికి ప్రసారం చేస్తాయి, మార్స్–2ఉపగ్రహంకాని మార్స్ 3 ఉపగ్రహంకాని అంగారక గ్రహంపై దిగడానికి ప్రయత్నిస్తుందా అనే విషయం తెలియడంలేదు. అంగారక గ్రహంభూమి తిరుగుతూ ఉండడంవల్ల వాటి స్థానాలను బట్టి చూస్తే 1973 జూలై నెలదాకా మార్స్ ఉపగ్రహాల ప్రయోగానికి అవకాశం ఉండదు.

ప్రణాళిక పెట్టుబడి

(1వ పేజీ తరువాయి)

సమానంగా పంపిణీ చేస్తారు.

ఆర్థిక శాఖ కార్యదర్శి శ్రీ బి. డి. పాండే నేడు పత్రికా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ, కేంద్ర మంత్రిత్వ శాఖలు, రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల ప్రణాళిక కేటాయింపులను తగ్గించడం లేదని చెప్పారు.

రైల్వేల పెట్టుబడి మొత్తంలో కోతవిధించాన్న విషయాన్ని ఆయన ఖండించారు. 1970–71 వార్షిక ప్రణాళిక అంచనాలలో రైల్వేల పెట్టుబడి క్రింద 150 కోట్ల రూపాయలు కేటాయించారనీ, ఐతే సవరించిన అంచనాలలో ఆ కేటాయింపును 126 కోట్లకు తగ్గించారనీ, 1971–72 సంవత్సరం బడ్జెట్‌లో 151 కోట్లు కేటాయించారనీ శ్రీ పాండే వివరించారు.

1971–72 వార్షిక ప్రణాళిక పెట్టుబడి 3,024 కోట్ల రూపాయల కేటాయింపుల వివరాలు క్రింది విధంగా ఉంటాయి. కేంద్రరంగం ప్రణాళిక: 1,440 కోట్లు; కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో అమలు జరిగే పథకాలు: 148 కోట్లు; కేంద్ర పాలిత ప్రాంతాలకు సహాయం: 85 కోట్లు; రాష్ట్రాలకు సహాయం: 700 కోట్లు; రాష్ట్రాలు స్వయంగా సేకరించే వనరులు: 656 కోట్లు.

లోటు బడ్జెట్‌ను రూపొందించేరాష్ట్రాలు తమ తమ రాష్ట్ర వార్షిక ప్రణాళికలను అమలు పరచడానికి కావలసిన నిధులను సమకూర్చుకోగలవా అని ఒక విలేకరి ప్రశ్నించారు.

ఆర్థిక వ్యవహారాల కార్యదర్శి డాక్టర్ ఐ. జి. పటేల్ జవాబు చెబుతూ కొత్త ఎత్తైనలు సుంకాల క్రింద రాష్ట్రాలవాటా 48 కోట్ల రూపాయలతో కలసి. కేంద్రం సుంకాలు ఎక్కువగా విధించడంవల్ల ఈ పరిస్థితి ఏర్పడి పెరుగుతూవస్తోందని అన్నారు పైగా, ఆర్థిక సంస్థల నుండి రాష్ట్రాలకు సహాయం లభిస్తుందని కూడా చెప్పారు.

నాలుగవ ప్రణాళిక క్రింద మొదటి మూడు సంవత్సరాల పెట్టుబడి కలసి, ప్రణాళిక మొత్తం పెట్టుబడిలో 50 శాతం ఉందని శ్రీ పాండే పేర్కొన్నారు ప్రజాకాంతానికి పెట్టుబడి లక్ష్యాన్ని చేరుకోవడమన్న అనుమానానికి ఆస్కారమేలేదని ఆయన అన్నారు.

హెచ్.ఎస్.సి. పూర్తి చేసిన వారికి పి.యు.సి చదివే అవకాశం

హైదరాబాద్, మే 29

హెచ్.ఎస్.సి. పరీక్షలో పాస్ కావటానికి అవసరమైన కనీసపు మొత్తం మార్కులు సంపాదించుకొని ఏదైనా ఒకటి రెండు సబ్జక్టులలో ఫెయిల్ అయినవారు ఆ సబ్జక్టులలో మాత్రం పరీక్ష ఇచ్చి పాసై పి.యు.సి ఇంటర్మీడియట్‌లలో చేరవచ్చునని ఉస్మానియా విశ్వవిద్యాలయం అధికారులు విడుదల చేసిన పత్రికా ప్రకటన తెలియజేసింది.

ఖమ్మం జిల్లాలో కంట్రాక్టర్ల కలప, బీడీ ఆకుల దగ్గం

(ఆంధ్రభూమి విలేకరి)

హైదరాబాద్, మే 29

ఖమ్మంజిల్లా తిర్లాపురంలో గత బుధవారంనాడు ఒక కంట్రాక్టరుకు చెందిన బీడీ ఆకులకట్టల్ని విప్లవ కమ్యూనిస్టు గెరిల్లాలు తగులబెట్టినారనీ పొరుగునేఉన్న వెంకటాపురంలో కూడా మరొక కంట్రాక్టరుకు చెందిన కలపను బొగ్గుకుప్పలను అదేరోజున తగులబెట్టారనీ, ఈ రెండు చోట్ల కలిసి మొత్తం పదహారువేల రూపాయల ఆస్తినష్టమయినదనీ ఇక్కడ పోలీసు ప్రధానకార్యాలయానికి సమాచారం అందినది.

పోలీసుదళాలు ఈ ప్రాంతంలో గెరిల్లాల కోసం అన్వేషణ సాగిస్తున్నాయి.

వేములవాడ సమితిలో నిరుద్యోగనివారణ పథకం అమలు

(ఆంధ్రభూమి విలేకరి)

వేములవాడ, మే 29

వేములవాడ పంచాయతీసమితి ఆరవ స్థాయీ సంఘసమావేశం ఈ నెల 26వ తేదీన శ్రీ టి. రాంమోహన్ అధ్యక్షతన జరిగింది.

ప్రతిజిల్లాకు పన్నెండున్నర లక్షల వ్యయంతో గ్రామీణ ప్రాంతాలలో నిరుద్యోగ నివారణ పథకాన్ని ప్రభుత్వం ప్రారంభించ సంకల్పించిన కారణంగా అందులో ఒకభాగం వేములవాడ సమితివారు తమ సమితి ప్రాంతపథకాన్ని ఏర్పాటుచేసి ప్రభుత్వామోదానికి పంపుతూ ఆ పథకాన్ని బలపరిచే తీర్మానం ఆమోదించారు.

ఈ పథకం క్రింద 22 చిన్న నీటి పారుదల పథకాలను 78,200 రూపాయల వ్యయంతోనూ, రెండు రహదార్ల నిర్మాణం 3లక్ష వేలరూపాయల వ్యయంతోనూ, సన్నకారు రైతులకు కమ్యూనిటి ఇరిగేషన్‌బావుల త్రవ్వకాలు మొదలైనవి ప్రతిపాదించారు.

ఈ ప్రతిపాదనలవలన దాదాపు వంద మందికి ఒకసంవత్సరంపాటు ఉపాధిలభిస్తుంది.

స్థాయీ సంఘసమావేశానికి శ్రీయుతులు సి. హన్మంతరావు, (దుమాల) కె. నారాయణ (హన్మాజిపేట), వి. మోహన్‌రెడ్డి (ఆల్మాస్‌పుర) ప్రభృతులు హాజరైనారు.

వరంగల్ జిల్లాలో గిరిజనాభివృద్ధికి 53 లక్షల పథకం

వరంగల్, మే 29 (పి.టి.ఐ)

వరంగల్ జిల్లాలో గిరిజనుల అభివృద్ధికై యాభై మూడు లక్షల రూపాయలు వ్యయం కాగల పథకాన్ని రూపొందించినట్టు జిల్లాకలెక్టర్ శ్రీ వేణుగోపాల్ చెప్పారు.

ఈ పథకం క్రింద గిరిజన గ్రామాలలో మంచినీటి బావుల త్రవ్వకం రోడ్లు నిర్మించడం, ఆశ్రమవసతి పాఠశాలలు నెలకొల్పడం, వైద్య సౌకర్యాలు కల్పించడం, చిన్నతరహా నీటి పనరులు అభివృద్ధి చేయడం. పశుసంవదను వ్యవసాయాన్ని అభివృద్ధి చేయడం జరుగుతుంది.

భార్యాభర్తల ఆదాయంపై విడివిడిగా పన్ను

న్యూఢిల్లీ, మే 29 (పి.టి.ఐ)

ఆదాయంపన్ను విధించడానికి సంబంధించినంతవరకు భార్యాభర్తలు జీతాలను కూడే ప్రతిపాదనను కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకున్నది.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ గత సంవత్సరం బడ్జెట్ ప్రతిపాదిస్తూ, ఆదాయంపన్ను సంపదపన్ను విధించే విషయంలో భర్త, భార్య పైనర్ పిల్లల ఆదాయాన్ని కలిపి కూడడానికి చట్టం చేయనున్నట్టు సూచించారు.

ఆర్థిక వ్యవహారాల కార్యదర్శి డాక్టర్ ఐ. జి. పటేల్ నిన్న లోక్‌సభలో ప్రతిపాదించిన బడ్జెట్ ప్రతిపాదనలను గూర్చి విలేకరులకు వివరిస్తూ ఆదాయం పన్ను విషయంలో ఇరువురి ఆదాయాలను కలపడం చట్టరీత్యా సాధ్యంకాదని చెప్పారు. అయితే సంపదపన్ను విషయంలో యీ ఆదాయాలను కూడుతారు.

వేములవాడ సమితిలో విద్యార్థులకు ఉచిత మధ్యాహ్న భోజనం

(ఆంధ్రభూమి విలేకరి)

వేములవాడ, మే 29

వేములవాడ పంచాయతీసమితి విద్యా స్థాయీ సంఘం సమావేశం చింతల్ ఖానా సర్పంచ్ శ్రీ ఆర్. వి. పాపారావు అధ్యక్షతన గల బుధవారంనాడు జరిగింది.

సమావేశానికి రుద్రంగి సర్పంచ్ శ్రీ గంగారావు, బండపల్లి సర్పంచ్ శ్రీ జి. రామిరెడ్డి, శ్రీమతి బి. పాపమ్మ, కె. భూమయ్య ప్రభృతులు హాజరైనారు

1971 జనవరి, ఫిబ్రవరి హర్షమాసాలలో సమితి పాఠశాలల్లోని ఉచిత మధ్యాహ్నభోజనకేంద్రాలు 4 వేల మంది విద్యార్థులకు భోజనసౌకర్యాలను కల్పించినట్లు సమావేశంలో పేర్కొన్నారు.

తెలంగాణా హరిజన సేవాసంఘం ఇనుమున్నార ఉపశాఖ

షాద్‌నగర్, మే 29

షాద్‌నగర్ తాలూకా, ఇనుమున్నార గ్రామంలో తెలంగాణా హరిజన సేవా సంఘం, ఉపశాఖ సమావేశం శ్రీ ఎమ్. ఐంగయ్య అధ్యక్షతన గత మంగళవారం నాడు జరిగింది. ఈ క్రిందివారు నూతన కార్యవర్గానికి ఎన్నికైనారు.

ఉపాధ్యక్షుడు: శ్రీ చిన్న బాలయ్య, కార్యదర్శి: శ్రీ కె. పి నర్సయ్య, ఆర్గనైజింగ్ కార్యదర్శి: శ్రీ ఎ. నర్సయ్య, కోశాధికారి: శ్రీ కె. ఐంగయ్య.

సభ్యులు: శ్రీ పి. రామయ్య, మరి 5 మంది.

సీతాఫలమండిలో పౌరసౌకర్యాలకై విజ్ఞప్తి

సికింద్రాబాద్, మే 29

సికింద్రాబాద్ సీతాఫలమండి రోడ్డులో పైలారుగర్డ, సీతాఫలమండిగేటు మధ్యగల భాగం మరమ్మతు విషయంలో మున్సిపల్ కార్పొరేషన్ నిర్లక్ష్యంపట్ల వార్డు కాంగ్రెస్ నాయకుడు శ్రీ యం. కేశవరావు ఆందోళన వ్యక్తం చేసారు.

ఈ రోడ్డు మరమ్మతు చేయాలని కొన్ని ఏళ్లుగా ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా కార్పొరేషన్ చర్యగైకొనకపోవడం శోచనీయమని మునిసిపల్ ఆఫీసర్‌కు సమర్పించిన మెమొరాండంలో శ్రీ కేశవరావు పేర్కొన్నారు. ఈ రోడ్డు మరమతునకై పెంటనే చర్యలుగైకొనాలని ఈ మెమొరాండంలో విజ్ఞప్తి చేసారు.

సీతాఫలమండిలో డ్రైనేజ కాల్వలను కూడా మరమ్మతు చేయాలని శ్రీ కేశవ రావు కోరారు.

కూకట్‌పల్లిలో బస్సు ప్రయాణీకుల ఇబ్బంది

ఆర్యా,

జంటనగరాలకు సుమారు 8 మైళ్ల దూరంలోఉన్న కూకట్‌పల్లి గ్రామంలో దాదాపు ఆరువేల జనాభా ఉంటుంది. పరిసర గ్రామాలకు చెందిన ప్రజలుకూడా ఇక్కడనుండే బస్సు ప్రయాణంచేస్తుంటారు. ఈ మధ్య రెండు నెలలనుండి బస్సులు నియమిత సమయాలలో రావడం లేదు. 18–ఎ నాంపల్లి బస్సులు, 18–ఎమ్ బార్మినార్ బస్సులు ఒకరోజువస్తే వరుసగా అయిదారు రోజులు రావడం లేదు. ఇంతకుముందు నాంపల్లి బస్సు ఉదయం 8 గంటలకువచ్చేది. ఈమధ్య ఆట్రిప్‌ను తీసివేసారు. ఈ ఆటంకములవలన ప్రతిరోజు ఫ్యాక్టరీలోపనిచేసేవారు స్కూళ్ళకు వెళ్ళేవారు, ఇతర ప్రయాణీకులు బస్సు స్టేజీలవద్ద గంటలతరబడి వేచిఉండవలసి వస్తున్నది. మధ్యాహ్నం ఒంటిగంట నుండి రెండు గంటలవరకు, సాయంత్రం 4 గంటలనుండి 6 గంటలవరకు. ఉదయం 9 గంటలనుండి 11 గంటల వరకు అమీర్‌పేట, నాంపల్లికి వెళ్ళడానికై బస్సులు అసలేలేవు. బస్సులు ఒకదాని వెంట మరొకటి రావడం,వెళ్ళడం జరుగుతున్నది.

నాంపల్లి, బార్మినార్, అమీర్‌పేట, రాజేంగంజ్, సికిందరాబాద్ బస్సులకు కాలవ్యవధిని ఏర్పరచి ప్రతిరోజు ఉన్న 5 బస్సులు సైమప్రకారం నడుపుటకై అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆర్. టి.సి. అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నాము.

జి. యాకూబ్

బి. రాజయ్య

కూకట్‌పల్లి

* * *

మలక్‌పేట స్టేషన్ ప్రాంతంలో రోడ్డు దుస్థితి

ఆర్యా,

మలక్‌పేట స్టేషన్‌కు ఎదురుగా ఉన్న రోడ్డు దినదినానికి అధ్వాన్న స్థితికి దిగజారిపోతున్నది. గత సంవత్సరం నగరంలో కురిసిన అధిక వర్షాల తర్వాత అక్కడక్కడచేసిన మరమ్మతులతోపాటు ఇక్కడ కూడా డ్రైనేజి, దాని ప్రక్కనే వర్షపు నీరు పోవడానికై ఒక కాలువ ఏర్పాటు చేసారు. అదే ప్రాంతంలో ఎలక్ట్రిక్ సబ్‌స్టేషన్ ఉన్నది కనుక ప్రతి నిత్యము 4, 5 సార్లు పెద్ద లారీలు రాకపోకలవలన నీటి కొరకై ఏర్పాటు చేసిన బావులు పూర్తిగాఇసుకతో నిండిపోయాయి. దీని వల్ల మరమ్మతులు వలించకపోగా వర్షం కురిసినప్పుడు నీరంతా పూర్తిగా రోడ్డుపైనా ప్రవహిస్తుంది. అదే రోడ్డుకు కొద్ది దూరంలో కొన్ని ఇండ్లు రెండు భాగాలుగా ఉన్నందున వర్షపు నీరంతా ఆ ఇండ్లలోకి కూడా ప్రవహిస్తున్నది. వారికు సౌకర్యం కల్పించే నిమిత్తం రోడ్డుపైన ఉన్న అర్ధపు రాళ్లను కూడా తొలగించారు. దీని ఫలితంగా దాదాపు కమల్ టాకీస్‌వైనుండి వచ్చే వర్షపు నీరంతా సరాసరి ఇటువైపే మళ్లుతున్నదే కాని, రైల్వే బ్రిడ్జికి ఆవల ఉన్న మురుగు కాలువలోకి వెళ్లడంలేదు. ఎలక్ట్రిక్ సబ్‌స్టేషన్ ఎదురుగా ఉన్న కాలువ కూడా అధికభాగం పూడుకుపోయింది. వర్షపు నీరు వెళ్ళే ఇతర మార్గాలు లేనందున ఆ నీరంతా రెండు భాగాలుగా ఉన్న ఇళ్లలోకి చేరుతున్నది.

మునిసిపల్ అధికారులు ఈప్రాంతాన్ని పరిశీలించి, డ్రైనేజి వసతులు కల్పిస్తూ, ఈ రోడ్డును సిమెంటు రోడ్డుగా గాని, లేక తారు రోడ్డుగానైనా మార్చి ఇక్కడి ప్రజల ఇబ్బందిని తొలగించాలని కోరుతున్నాము.

ఎస్. రామాచారి

భాగ్యలక్ష్మి

లక్ష్మణ్

హనుమాన్ బాలానంద సంఘం

మలక్‌పేట.

* * *

సంగారెడ్డిలో పరీక్షా కేంద్రానికై విజ్ఞప్తి

ఆర్యా,

మెదక్ జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొత్తం 600 మంది విద్యార్థులు విద్యాభ్యాసం చేస్తున్నారు. వీరిలో తెలుగు ఉర్దూ తరగతుల బాలబాలికలు ఉన్నారు. వచ్చే జూన్‌నెలలో నిర్వహించే ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రం ఇక్కడ ఏర్పాటు చేయనియెడల ఇతర కేంద్రానికి వెళ్ళడానికి విద్యార్థులకు విక్కటులు కలుగుతాయి. విద్యార్థులలో అధిక సంఖ్యాకులు పేదవారు ఉన్నారు. విద్యార్థినులకు వేరే కేంద్రానికి వెళ్ళడానికై ఇబ్బంది కలుగుతుంది. పరీక్షా కేంద్రం నిర్వహించడానికి సంగారెడ్డి జూనియర్ కాలేజీలో సైన్సు ప్రయోగశాలలో సహా అన్ని వసతులు ఉన్నాయి.

పైకారణాలను పరిశీలించి ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రం సంగారెడ్డిలో ఏర్పాటు చేయాలని రాష్ట్ర విద్యాశాఖాధికారులకు మనవి చేస్తున్నాము.

ఆర్. సుభాష్‌చంద్ర,

ఎమ్. కె. రమేష్

సంగారెడ్డి

* * *

జీవితాన్ని నిశితంగా పరిశీలించిన వర్గనీతి

ఆర్యా,

28–5–71 ఆదివారం సంచికలో "వర్గనీతి" అనే శీర్షికతో అచ్చయిన కథ చదివాను. నేనొక కార్మికుణ్ణి, నా అనుభూతిని నాలుగు మాటల్లో చెబుతున్నాను.

పిల్లపాకచుట్టూ ఈగలు దోమలకన్నా అధ్వాన్నంగా అధోజగత్సహోదరులు మూగడమూ–తాగిన మైకంలో పిచ్చి దుక్కల్లా దుర్భాష లాడుతూకొట్లాడుకోవడమూ–ఆతిట్లలో

ఆంధ్రభూమి వివిధ వార్షికోత్సవం

ఆదివారం 30-5-1971

హైదరాబాద్ అజ్ఞాత చరిత్ర పుటలు-4

రక్త రంజితమైన భైరవునిపల్లి

రజాకార్లు తెలంగాణాలోని అనేక గ్రామాలపైన దోపిడీలు, మానభంగాలు, హత్యలు కొనసాగిస్తున్న ఆ భయంకరవాతావరణంలో అక్కడక్కడ ప్రజలు ధైర్యాన్ని కూడగట్టుకొని ఎదురుతిరిగారు. ఆ సమయంలోనే నిజాం ప్రభుత్వం ప్రజలను మభ్యపెట్టడానికి "శాంతి సంఘాల" అనే వాటిని ఏర్పరచి హిందువులకళ్ళు రప్పడానికి ప్రయత్నించింది. జనగామలోని ఇలాంటి శాంతిసంఘములోనే సభ్యులుగా పరిశ్రమలశాఖ సూపర్‌వైజర్ శ్రీ ఎమ్. ఎస్. రెడ్డి, వ్యవసాయశాఖ సూపర్‌వైజర్ శ్రీ శతగోపాచార్యులు ఇద్దరూ సిబ్బందులు. ఈ సంఘాల్లో హిందువులుకూడా ఉన్నారని నమ్మించడానికి ఈతతంగం జరుగుతుండేది.

అయితే హిందూ సభ్యులు నోరెత్తి రజాకార్లకు వ్యతిరేకంగా ధిక్కారం చేస్తే ప్రాణాలతో మిగలడం కష్టం. ఒకసారి శ్రీ శతగోపాచార్యులు తలుపుతట్టి "ఖండేరావు కులకర్ణి

భైరవునిపల్లిలోని చరిత్రాత్మకమైన బురుజు

ఆ అమానుషమైన దృశ్యంచూసి ప్రజలు వణికిపోయారు.

రజాకార్ల ఈ పైశాచిక కృత్యాలు 1857లో సిపాయీ తిరుగుబాటును మించిపోయాయి. బ్రిటిష్ సైనికాధికారి సిపాయీ భారతీయుల్ని చెట్లకుబ్రేలాడదీసి ఉరితీసేవాడు. క్షిరంగులను కట్టి ప్రేల్చివేసేవారు. కాని ఇలా మంటల్లోకాల్చి భయంకరంగావధించిన సంఘటనలు లేవు. ఈ రాక్షస కృత్యాలు రజాకార్ల ప్రత్యేకతను నిరూపించాయి. చివరికి రాక్షసులుకూడా ఇలాంటి పనులను ఊహించి చేశారు కాదేమో!

రజాకార్లు- ప్రభుత్వ ఉద్యోగులుకనిపించినవారిని దోచుకొనేవారు. కాలిపోతున్న గ్రామాలపైకి దోచుకొనేవారు. రజాకార్ల ఈ పైశాచిక కృత్యాలు 1857లో సిపాయీ తిరుగుబాటులను మించిపోయాయి. బ్రిటిష్ సైనికాధికారి సిపాయీ భారతీయుల్ని చెట్లకుబ్రేలాడదీసి ఉరితీసేవాడు. క్షిరంగులను కట్టి ప్రేల్చివేసేవారు. కాని ఇలా మంటల్లోకాల్చి భయంకరంగావధించిన సంఘటనలు లేవు. ఈ రాక్షస కృత్యాలు రజాకార్ల ప్రత్యేకతను నిరూపించాయి. చివరికి రాక్షసులుకూడా ఇలాంటి పనులను ఊహించి చేశారు కాదేమో!

రజాకార్లు- ప్రభుత్వ ఉద్యోగులుకనిపించినవారిని దోచుకొనేవారు. కాలిపోతున్న గ్రామాలపైకి దోచుకొనేవారు. చందాలు వేసేవారు. చందాలు ఇవ్వని గ్రామాలపై దాడిచేసి- దోచి- తగులబెట్టి రక్తి తీర్చుకునేవాళ్ళు.

భైరవునిపల్లికి పశ్చిమంగా ఉన్నలింగాపూర్ గ్రామానికి ఒకరోజు పగటిపూటనే రజాకార్లు నిప్పుఅంటించారు. ఈ వార్తవిని భైరవునిపల్లి వాస్తవ్యులు శ్రీ యం. లు. ఇమ్మడి రాజారెడ్డి, పంగాల అనంతరాంరెడ్డి ముగుటం రామయ్య తదితరులు పదిమంది కుంతలు వగైరా తీసుకొని లింగాపూర్ ఒయలుదేరారు. ధూలిమిట్టా గ్రామవాసి శ్రీ దుబ్బుల రాంచంద్రారెడ్డిని సహాయార్థం రమ్మని కబురు పంపారు. వీళ్ళు అందరు వెళ్ళేసరికి రజాకార్లు గ్రామంలోనే దోపిడీ సాగిస్తున్నారు. ధూలిమిట్టనుండి ముప్పై మంది కర్రలు-గొడ్డళ్ళు తీసుకొని వచ్చేసారు. గ్రామంలోకివెళ్ళి సరాసరిగ ఎదురుపోరాటం మంచిదికాదని అక్కడే పొలిమేరల్లో ఆగిపోయారు. రజాకార్లు దోపిడీ సామగ్రిని బళ్ళల్లో వేసుకొని నిదానాలు చేసుకుంటూ వచ్చారు. వెంటనే రాజారెడ్డి బృందం కేరల వేసుకొంటూ వెంటాడింది. మొదలు రజాకార్లు కాల్పులు జరిపారు, అయినా నిర్భయంగా వెంటాడుతున్న గ్రామస్థులనుచూసి రజాకార్లు వెదిరిపోయి పారిపోవడం మొదలుపెట్టారు. కొందరు రజాకార్ల పైశాచికులు భయంతో తడిసిపోయారు. దోచుకున్న సామాను నాలుగు

భైరవునిపల్లి బురుజు పద్మ ఇమ్మడి రాజారెడ్డి. ఉల్లంగల వెంకట నర్సయ్యతో ఈ వ్యాస రచయిత శ్రీ కులకర్ణి (మధ్యవారు)

బళ్ళతోసహా గ్రామస్థులకు తిరిగి అప్పజెప్పింది.

ఈ సంఘటన జరిగిన కొన్నిరోజుల తర్వాత మట్టుపడకు చెందిన రజాకార్లు ఆ నాలుగు బళ్ళను తిరిగి ఇమ్మని కబురు చేశారు భైరవునిపల్లి ప్రజలు తిరస్కరించారు. అప్పుడు రజాకార్లు ఆ ప్రాంతం పోలీసు ఆఫీసర్‌కు ఫిర్యాదుచేసారు. ఆఫీసర్ ఇమ్మం రాజారెడ్డిని పిలిపించారు. రాజారెడ్డి ఆ గ్రామం పోలీసుపటేల్‌కూడా కావడం వల్ల వెళ్ళక తప్పలేదు. విళ్ళ పరిస్థితినంతా వివరించిచెప్పారు. ఆఫీసర్ తాపీస్వయంగా విచారించగలనని హామీ ఇచ్చి పంపారు.

ఆ తరాత ఇమ్మడి రాజారెడ్డి, ఆయన మిత్రులు తమగ్రామాన్ని, చుట్టుపక్కల ఇతర గ్రామాలను సంరక్షించుకొనే ప్రయత్నాలు ప్రారంభించారు. భైరవునిపల్లి గ్రామానికి 12 వందల రూపాయలు చందాఇమ్మని రజాకారు తాకీదుపంపారు.

భైరవునిపల్లి గ్రామంచుట్టూ కోటగోడ ఉండేది. ఈ గడికి పెద్ద ఎత్తయిన బురుజుఉండేది. సురక్షితంగా ఎత్తుగాఉన్న ఈ బురుజు భైరవునిపల్లి గ్రామానికి ఎంతో మేలుచేసింది. ఇదే బురుజుపైన మందుగుండు సామగ్రి వగైరా సేకరించి పెట్టారు. 24 గంటలపాటు గ్రామస్థులలో ఇద్దరు తుపాకులు చేతబూని కాపలా కాస్తుండేవాళ్ళు. రజాకారు కదలికలు బురుజుపైనున్న సిగ్నలాలు మోగించే

(మిగతా 4వ పేజీలో)

దోపిడీలో ఎలాంటి దయాదాక్షిణ్యాలుళేవు. ఆడవాళ్ళ ముక్కుపోగులు-చెవులకమ్మలు తొందర్లో లాగి వాళ్ళ ముక్కులు-చెవులు తెగినా లెక్కచేయక దోచుకొనివచ్చేవాళ్ళు. ఆ రక్తసిక్తమైన భూషణాలను మూటలు గట్టి ఎం. ఎస్. రెడ్డి కార్యాలయములోని బీరువాక్రింద పడవేశేవారు. ఉదయమే అందరూకలిసి పంచుకునేవారు. ఈ దోపిడీపట్ల అభ్యంతరం చెప్పినా ప్రయోజనం ఉండేదికాదు. అందుపల్ల యమ్.ఎస్. రెడ్డిలాంటి ఉద్యోగులు కుమిలిపోతూవుండేవారు. హిందువులుతః దుష్ప్రవర్తనాలను ఖండించినా ప్రభుత్వం తిరుగుబాటు అనే పేరుతో, శాంతిస్థాపన అనే నెపంతో క్రూరంగా హిందువులనే అణచివేస్తూ ఉండేది.

భైరవునిపల్లి ప్రజల ప్రతిఘటన

ఆ రోజుల్లో భైరవునిపల్లి (భైరోనిపల్లి) నల్గొండజిల్లాలో ఉండేది. ఈనాడు ఇది వరంగల్ జిల్లాలో అంతర్భాగం. ఈ గ్రామం చేరియాలకు 12మైళ్ళ దూరంలో ఉంది. వరంగల్-నల్గొండ-మెదక్-కరీంనగర్‌జిల్లాలు కలిసే సరిహద్దులమధ్య ఈ గ్రామం ఉంది. అయితే ఈనాటికి గ్రామంలోకి వెళ్ళడానికి పక్కారోడ్డు లేదు.

ఈ భైరవునిపల్లి ప్రజలు ఆనాడు రజాకార్లను ప్రతిఘటించి తమ ఆత్మాభిమానాన్ని నిరూపించుకున్నారు. ఆనాడు నాలుగు

ఇమ్మడి రాజారెడ్డి

సాంబశివానందలహరి

—పోతుకూచి సాంబశివరావు

రాయిగమారిపొమ్మ, యిది రాక్షస లోకము నమ్ము సర్వదా
గోయిలు త్రవ్వి నవ్వులను మాయలు పన్నెడు వారె యీ ప్రజల్
తీయని ప్రేయసీ తపిట తీరుల మోసముచేయ గుండెలన్
గాయము కల్గి, కుళ్ళి చెడకాలుడు తూడ రహించకష్టమే

నేనట వృద్ధుడైతినట, ఇచ్చిరి ఐదుపదుల్ ధనంబు మా
సానకు నాకు, భోజనకు దాలని పెన్షన్, ఎంత సేవచే
శాను, మదీయ జీవితము సాంతమీరయె, తః పదేడు యేం
డ్లు నగుబాటు, చేతులకు డోలమెచిప్పలు కావుమీశ్వరా!

తప్పులుచేసి మానవుడు తల్లడిల్లునే తన జీవితాన యీ
తప్పులు ఎట్టికష్టములు తార్చునసే భయమేమదిన్. సదా
ఒప్పులు చేసినా జగతిఒప్పులుగా ప్రకటించు, నీకు యే
చిప్పలనైన యివ్వవయు! నేయము ధీరత నీవునిమ్మినన్.

ఎన్నికలందు మంచితనమెప్పుడు అక్కరరాదు మాయలే
పన్నగలచో జయంబు బహుమానముకాదు ధనంబు కుప్పలై
అన్నిట ఆందవించనిచో ఆశలు మానుమనీవు నెగ్గగా
నన్నుతిఉన్న బాలుడది, చంపునుతధ్రువు చెన్నుబోటిగా.

పుస్తెలు కట్టి, నప్తపది పూర్తవ, వేలకువేల ఖర్చులన్
చేస్తివి, తః తరాన తన చిత్తముపూరిగ యిచ్చు కాంతలే
రీ! స్తవమన్న లాలుడుకు కాన్తమతినే చెడగొట్టుకోకు ఓ
మోన్తరు భక్తి జీవితము ముక్తిని శక్తిని యిచ్చి త్రోవగా

రాయలసీమలోన నవరాగ పరిమళమిచ్చు రాళ్ళు, ఏ
లాయలపోయినా ప్రకృతి చందము చిందదు, గాలిదేవుడే
మోయును కాటక ప్రజలు ముల్లెడి గాలపు నిశ్శబ్ద ఏడ్
రాయును గుండెలన్ పడికరాజుల పర్యటనందు జాడగా.

రాజికి కోపమొచ్చె, రతిరాణికి తాపము పెచ్చె భావనా
రాజి అనూయజెందినను రత్నపు నీడ్చెను, పల్లెలోని జా
రాజి పొలాల గట్టుల నరాగము పాటల తేలియాడు ఏ
రాజిని నాదురాజిగ విరాజిల చేతును చెప్పుచిత్తమా.

చచ్చెదనంచు ప్రేయసి విషంబు ను మ్రింగగ పూనుకున్నచో,
ఇచ్చెదనంచు దమ్ముడిని ఇష్టక పోటరు మోసగించినన్,
వచ్చెద ప్రేమ ఇమ్మనుచు వాగుచు తూనిమదిని పీల్చినన్,
బిచ్చము చేయకున్న వెనువెంట బికారి కిలంచ, జాడరా.

గాడిదమైన మర్మకము, ఎకాఎకి ఎక్కి గుర్రోడి, మట్టుమా
ఆడెడి తోటిపిల్లల్ను, నవారిని స్త్రీడ్డి వాగ్గుడాడు, పో
రాడెడి పిల్లకాయలు, నరాగము లాడెడి చిన్ని దంపతుల్,
మూడరః నిత్యమున్ తిరుగు జోగి బికారి కుటుంబమయ్యదే

ఎదులబండి, దానివయి ఏవుగ పెట్టిన గడ్డిమోపు, ఓ
ముద్దులగమ్మ, దానివయి ముచ్చట కూర్చుని పెక్కిరించి జా
కిద్దర గాలి ముద్దులను కాన్కిగ వంప, శరీరమంతకై
పద్దెనుః రావు ఊః ఎగిరి పల్లెవలాకి కిలాడిపిల్ల నవ్వుతూ.

ఒక్కొక్కసారి ఒంటరిగ ఊరును దాటి విహార యాత్రలో,
చక్కగ నవ్వుతూ, తరుణ సాంద్రత చిల్కుచు. రమ్య కల్పముల్
దెక్కుచు, ఏవో ఊహలను చిత్తము సంతస పిల్లవాగులన్
కొక్క, హుషారు తీలలను చోద్యముగా తిరుగన్ దలంతుగా.

నెత్తిన మట్టితట్టు, ఒదనిండుగ వస్త్రములేదు ఎందరున్
చిత్తగ మాడిపోయినది, చేలలో నిత్యశ్రమంబుతో వ్యథా
నత్తువ తారిపోయినది, నన్నగిలెన్ కనుచూపు ఆమె యే
నత్తము భారతావనిని తన్నెడి గ్రామికజాతి చిహ్నమే

అస్త్రమయాన, జంగపు కిరణ్మయి వేకువ ఝామునందు, జా
నస్త్రవ దీప్తి, నిద్రను అనూహ్య ప్రగాఢ ప్రశాంతమూర్తి జా
నిస్త్రరి పేర్చి దానమున చేలకు తృప్తిడు అన్నపూర్ణయే,
మస్త్రకమందు దివ్యమహిమాన్వితి పావని, నామె వేదెదన్.

ఉత్పల మాల పద్యముల
ఉత్సుకతన్ రచియించినాడ ఏ
నర్పలితాలు యీ శతకసాహితి
పాఠక జాతికిచ్చునో
తత్పరతన్ మదీయమది
కాందవమాడెను వాక్పిపాదమున్
ఉత్పలమాల వాక్కగు:
ఉత్పల పుష్పల కంఠమాలగా॥

(అయిపోయింది)

అఖిల భారత తెలుగు రచయితల మహాసభలు

ప్రవేశకొండు సంవత్సరాల క్రితంప్రాదుర్భవించిన అఖిల భారత తెలుగు రచయితల మహాసభ ఈ అనతికాలంలోనేయిప్పుడు అయిదవవత్సరాలు సమావేశమవుతున్నది. దేశంలోని వివిధ ప్రాంతాలలో నివసిస్తూ తెలుగు భాష, సారస్వతాలను పరిపుష్టం చేయడానికి యథాశక్తి కృషి చేస్తున్న వారినందరినీ ఒకే వేదికపై సమావేశపరిచి, తమ సమస్యలను సాధక బాధకాలను గురించి సౌహార్దంగా చర్చించుకోవడానికీ, వాటికి పరిష్కార మార్గాలు కనుగొనడానికీ, వారికి అవకాశం కల్పించేందుకు జరిగిన తొలి ప్రయత్నమే మొదటి అఖిలభారత తెలుగురచయితల మహాసభ.

హైదరాబాద్‌లో 1952వ సంవత్సరంలో స్థాపితమై స్వల్పకాలంలోనే ప్రముఖ ఆంధ్ర సాహితీ సంస్థగా రూపొందిన నవ్యసాహితీ సమితి ఆధ్వర్యంలో మొదటి అఖిల భారత తెలుగు రచయితల మహాసభ హైదరాబాదులోని రెడ్డి విద్యార్థి వసతి గృహంలో నెలకొల్పిన "సరస్వతీనగర్"లో 1960 మే 6వ తేదీ నుంచి నాలుగు రోజులపాటు అతి వైభవంగా జరిగింది. అప్పటి ఉపరాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పండితుడు మహాసభను ప్రారంభించారు. అప్పటి ఉత్తరప్రదేశ్ గవర్నరు స్వర్గీయ డాక్టర్ జూరుల రామకృష్ణరావు అధ్యక్షత వహించారు. డాక్టర్ తిరువాడ గోపాలరెడ్డిగారు పుస్తక-చిత్రలేఖన ప్రదర్శనను ప్రారంభించారు. అప్పటి ఆంధ్ర

(మిగతా 4వ పేజీలో)

అభాగిని ఆత్మకథ

—మేడం రామసుబ్బమ్మ

వర్షం కుండపోతగా కురుస్తున్నది. చీకటి దట్టంగా కమ్ముకొని కదిలికి చిక్కకుండా పట్టిపీడించాయి తళుక్కుమని పరిసే మెరుపుల కాంతిలో చీకటి ప్రళయగర్జనలో జంగు రూ మారుతం హోరు పెడుతున్న అనవయంలో గాలి మీద మనుగు కప్పుకొని ఒక మానవకారం తడబడుతూ పరుగెత్తుతున్నది. విద్యుత్కాంతుల తళతళలో ఆ వ్యక్తి ముఖం, ముక్కు తీర్చిదిద్దినట్టు కన్పిస్తూ మళ్ళీ మాయమౌతున్నది కొంతసేపటికి అవ్యక్తి పొడుబడిన ఓపల్లో గుండా మోకాలిబంటి నీటిలో అత్యాయత్నంమీద అడుగులు వేసుకొంటూ రెండంతస్థులభవనంలోపలికి ప్రవేశించి ఫేడమిట్టుపక్కింది కుక్క మెరిగింది. అమె భయపడలేదు. మెట్లు ఎక్కుతూనే ఉంది. ఆకుక్క పరిచయమైనదానిలాతోకాడిస్తూ ఆమెవెనుకగా పైకి వచ్చింది.

ఆమె తలుపు బాదింది. "ఊర్మిళా, ఊర్మిళా" అని గట్టిగా పిలిచింది. జవాబు లేదు. నిలువునా తడిసిపోయిన ఆమె శరీరం నుడిగాలిలో లతలా కంపించసాగింది. కనుపాపల్లో భయం, విహ్వలత అలముకుంది. ఆమె శరీరమంతోపాటు హృదయం కూడా చలి జ్వరంతో వణకుతున్నది. కారు మేఘాలు వర్షముతోపాటు పిడుగుల్ని కురిశాయి. ఆరవములో ఆమె ఆక్రందన వ్యర్థమైంది. విలిచీ విలిచీ నీరసంతో నిరుత్సాహంతో తలుపుదగ్గరే కూలబడిపోయింది.

కుక్క ఆమె సమీపంగానే తోకముడుచుకొని కూర్చున్నది ఆమెతల తిప్పి వదినరాలని పరికించింది. విద్యుత్కాంతిలో కనపడే పూలమొక్కల్ని, వివిధ రకాల గ్రోటన్స్‌ని. విశాలమైనకాంపౌండు గుట్టా కావలా మనుష్యుల్లా నిలిచిఉన్న అశోక వృక్షాలు ఆమె కంటికి రేఖామాత్రంగా గోచరించి, మాయమయ్యాయి. అంతకంతకూ ఆమె కనురెప్పలు బరువై వాలిపోతున్నవి. కళ్ళు తెరవాలని ఎంత ప్రయత్నించినా సాధ్యపడలేదు,

ఇంతలో తలుపు తెరచుకుంది. మృదు మృదురమైన గొంతు పలికింది. "ఒరేయ్ వెంకూ, కుక్కనిలా తీసుకురారా! దానికి అన్నం తినిపించు"

వెంకు బయటికి రాబోయి "అమ్మో! దయం" అని భావుకేక పెట్టాడు.

ఆకేకతో ఊర్మిళపరుగుపరుగునతలుపు వద్దకు వచ్చింది. అదే సమయంలోతలుపు వద్ద పడిఉన్న అవిత కళ్ళు తెరిచింది.

పర్యవాలలోనుండి వచ్చే లైటు కాంతిలో ఆమె ముఖం స్పష్టంగా కన్పించడంతో "లలితా" అని ఆశ్చర్యంతో కేక వేసింది. ఊర్మిళ ఇంట్లోనుంచి ఇద్దరాడవాళ్లూ, ఇద్దరు మగవాళ్ళు వచ్చారు. ఊర్మిళ ఆదరవారి సహాయంతో లలితను మెల్లగా లేపిలోపలికి నడిపించుకొని పోయి సోఫాలో పడుకోబెట్టింది. తడిసి చిందర వందరైన ఆమె వస్త్రాలకను టవల్‌తో తుడిచి, పనిమనిషి అందించిన కాఫీని బలవంతంగా తాగించబోయింది. లలిత "ఊర్మిళా.. నేను...వద్దు.." అంది

ఊర్మిళ అక్కడున్న మగవాళ్లను పొమ్మన్నట్టు సంజ్ఞ చేసింది.

"అగు లలితా! నువ్వు బాలా బలహీనంగా వున్నావ్." అని చెప్తున్నప్పుడు ఊర్మిళ రెప్పలనుండి రెండు కన్నీటి తుక్కులు రాలాయి. లలితఆయాసపడుతూ ఊర్మిళ చేతిని తన హృదయానికి చేర్చుకున్నది. ఊర్మిళ ఆ మె ముఖంలోనికి వింతగాచూచి "ఆదేమిటిలల్లీ! అలాగై పోతున్నావ్! ఇంత నీరసంగా ఎందుకయ్యావ్." అన్నది.

లలిత భారంగా కళ్ళువిప్పింది. తన హృదయంమీది చేతినట్టే మాత్రుకాని "నిజమే ఊర్మిళా! నేను ఐదు రోజుల్లో గంటలో వెళ్లిపోతున్నాను. గాఢంగా నిద్రపోవడమంటే నాకిష్టం. అందుకే ప్రయత్నించాను. అది ఫలిస్తున్నది." లలిత మళ్లీ కళ్లమూసుకున్నది.

ఊర్మిళ అదిరిపడింది. "లల్లీ! ఎంత పనిచేశావే! అయ్యోకగవాన్! నా లల్లీని బతికించు. హుదేవుడా! ఎక్కడున్నావు! మనుషులు కల్పించిన రాతిదేవుడా! నిన్ను పొరపాటున స్మరించాను. నాదే బుద్ధి తక్కువ" అంటూ ఉన్మత్తురాలిలా పొనువర్తకు పరుగెత్తింది.

"డాక్టర్! వెంటనేరండి. ఆ ఏమిటి? పర్వంలో రాలేవంటారా! మీరు కోరినంత ఫీజు ఇస్తాను. డాక్టర్ క్విక్. ప్రాణం పోతోంది. ఏమీ తెలుస్తుంది, వెంటనే రండి" ఊర్మిళ ఫోనుపెట్టేసింది. తిరిగి లలితవద్దకు వచ్చింది. లలిత పనిమనిషి సాయంతో పొడిబట్టలు కట్టుకొని సోఫాలో నెమ్మదిగా కూర్చొని ఉండరంయాచి ఊర్మిళ ఆశ్చర్యపోయింది. లలిత ముఖంలో ప్రశాంతతతాండవిస్తోంది. ఆమె లోతైన కళ్ళల్లో భయంకరమైన చీకటి వ్యాపించింది. ఊర్మిళ లలిత ప్రక్కనే కూర్చుంది

"డాక్టర్ వద్దు! నన్ను కనీసం చావనియ్యవా ఊర్మిళా!" అన్నదామె

ఊర్మిళ ప్రేమగా లలిత కపోలంనిమిరి జుట్టుదువ్వింది. "నువ్వు మరణిస్తే నా ఊపిరి ప్రపంచమేమునగిస్తుంది నేనప్పుడు జీవచ్ఛవాన్ని అవుతాను. నేను కథలు వ్రాయకూలను. వ్రాసినా చదివేవారుండరు. లల్లీ! అదినది. నువ్వేందుకోక్కడికి వచ్చావు? ఎందుకలా మెలికలు తిరిగి పోయావు? ఎందుకు నన్ను గాభరాపెడుతున్నావు? అసలు విషయమేమిటో చెప్పవూ" అంది.

లలిత తన శీతల మృదు హస్తం ఊర్మిళ చేతిలో వేసింది. ఒక కుప్పకుప్పలుగా మందహాసరేఖ ఆమె పెదవులమీద మెరసి మాయమైంది. వివరింపరాని విషాదచ్ఛాయలు ముఖమంతా పులుముకుంటున్నవి. "నేనింక ఎంతోసేపు బ్రతకను. ఈ గాఢాంధకారంలో డాక్టరెలాగూ రారు. రాలేదని నా అంతరాత్మ చెబుతూంది. ఈ గాఢ నిశీథిలో కలిసిపోయేముందు నా చివరి కోర్కె తీరుస్తావా! ఊర్మిళా!"

ఊర్మిళ ముఖాన్ని పక్కకు తిప్పుకున్నది. పైటచెరగు నోట్లో కుక్కుకుంది.

"తీరుస్తానా నా అంతిమ కోర్కె"

ఊర్మిళ కనుకొలుకుల్లోంచి సెలయేరు పొంగింది. "లల్లీ! నీ కోరిక అంతిమం కాదూ. ఆ మాట అనవద్దు. నేను భరించలేను."

లలిత నవ్వింది. ఆ నవ్వు విచిత్రమైనది. మృత్యుదేవత అట్టహాసంలోని ఒకానొక అంశం ఆ నవ్వులో కొంగి చూచింది. వర్షపు జోరు మరిలేత పెచ్చింది.

"ఊర్మిళా! నేను చలికే ప్రతిపదం నీ కలంలో ప్రవేశించి అమరత్వం పొందాలి."

"అంటే?"

"నా కథ వ్రాయాలి"

"నీ కథా"

"ఏం? నాకు కథ లేదా! నేనంత అనామకురాలినా! నా కథతో నీకూ నాకూ అజరామరమైన కీర్తి లభిస్తుంది. నీ కంఠాన్ని ఎన్నో పుష్పహారాలు అలంకరిస్తాయి. గౌరవాలలో, సత్కారాలలో నీవొక్కొక్క మెట్టూ పైకి పోతుంటే నేను మరో లోకంలోంచి చూచి "ఆహా! నా కథ ఎంత గొప్పది" అని పరవశించిపోతాను. "ఆయాసంతో లలిత కొద్ది క్షణాలు కళ్లుమూసుకుంది.

ఊర్మిళ చేతివాచీచూచుకొని "పదైంది. వర్షం తగ్గినట్టుంది. ఒరేయ్ వెంకూ! త్వరగా వెళ్ళి డాక్టర్‌ని పిల్చుకురా!" అంది.

